సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 23 మార్చి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 151
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. నవమి రా.1.06, పూర్వాషాఢ రా.12.07, వర్జ్యం ఉ.9.25 నుంచి 11.03 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.25 నుంచి 5.13 వరకు

INDIAN PREMIER LEAGUE

# ఆరంభం అదిరింది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ శనివారం రాత్రి కోల్‌కత్తాలోని ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభమైంది. సినీ ప్రముఖులు శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా, దిశా పటానీ వంటి స్టార్స్ మూడ్ సెట్ చేయడంతో ప్రారంభ వేడుక గ్రాండ్‌గా జరిగింది. కోల్‌కతాలో మెగా టోర్నమెంట్ స్టైల్‌గా ప్రారంభమైనందున అభిమానులు సంగీతం, వినోదం మరియు క్రికెట్ యొక్క గొప్ప మిశ్రమాన్ని ఆహుతులు, ప్రేక్షకులు ఆస్వాదించారు.. కోల్‌కతా నైట్ రైడర్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య సీజన్ ఓపెనింగ్ మ్యాచ్‌లో వర్షం కురుస్తుందని వాతావరణ నివేదిక ఉన్నప్పటికీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినా ప్రేక్షకులు మాత్రం భారీ ఎత్తున ఈ ఆరంభ వేడుకలకు హాజరయ్యారు....

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జల సంరక్షణతోనే దేశ
# సుస్థిర అభివృద్ధి

- ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ
- ఈ ఏడాది థీమ్ 'గ్లేసియర్ ప్రిజర్వేషన్' పాటిద్దాం
- ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న తీవ్ర నీటి సంక్షోభం
- హిమానీనదాల కీలక పాత్ర వాతావరణ మార్పులపైనా చర్చ జరగాలి



6లో

నీటిని సంరక్షించడం ద్వారనే దేశం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని మోడీ తెలిపారు. వుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సంరక్షించడం అంటే సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడమేనని ఇందులో మన దేశం నిబద్ధత వెరెవ్వరూ ఎత్తి చూపలేరని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు.

## డీలిమిటేషన్ సదస్సులో ప్రత్యేక
# ఆకర్షణగా రేవంత్ రెడ్డి

- పునర్విభజనతో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు భారీ బహిరంగ సభ
- జాతీయ స్థాయిలో సమన్వయం.. కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు సదస్సులో ఆమోదం

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్‌లో వేదిక కానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా రెండో సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తామని, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.



2లో

## మన బలం తగ్గే
# ప్రమాదం

డీలిమిటేషన్‌పై స్టాలిన్ హెచ్చరిక



6లో

## ట్రంప్ 'గోల్డ్ కార్డ్'కు
# ఫుల్ డిమాండ్



వివరాలు-6లో

## అంతా ఇంతే!




అంతమందికి ఫాంహౌస్‌లు ఎలా కట్టిస్తారో...

## రాజ్యాధికార ఉద్యమానికి
# బీసీ న్యాయవాదులు

- బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి
- మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీ న్యాయవాదుల సమ్మేళనం
- హాజరైన బీసీ న్యాయవాదులు
- కులాలకు అతీతంగా ఏకమవుదాం
- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దాం
- బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకుందాం
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బీసీ ఉద్యమానికి మేము సైతం అంటున్న న్యాయవాదులు

బీసీ న్యాయవాదులు ముందుకు వచ్చారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ బీసీలకు రావలసిన రాజకీయ వాటా రాకపోవడంతో జరుగుతున్న బీసీ ఉద్యమంలో భాగంగా న్యాయవాదులు మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు.



3లో

## డ్రగ్ రహిత రాష్ట్రంగా మారుస్తాం

- యువతకు కొత్త ఆశ : సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్‌లో డీ-అడిక్షన్ సెంటర్
- డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్‌లో డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు.



2లో

## బిజెపిపై విషం కక్కేందుకే విపక్షాల
# చెన్నై సమావేశం



3లో

ప్రజల్లో అపోహ సృష్టించేందుకే చెన్నైలో విపక్షాల సమావేశం ఏర్పాటు చేశారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చెన్నైలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీని వ్యతిరేకించే పక్షాలు- కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, కమ్యూనిస్టులు సమావేశమవడం.. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా ఉంది.

## నీటిని పొదుపుగా
# వాడుకుందాం

- భూగర్భ జలాలను కాపాడుకుందాం
- హైదారాబాద్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని పొదుపుగా వాడుకుందాం - భూగర్భ జలాలను కాపాడుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ నీటి దినోత్సవం మనం నీటి గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్న దినం అందరం ఒక సంకల్పం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా. నీటిని పొదుపుగా వాడుకుందాం వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం. అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి ఈ ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతున్న సందర్భంగా గ్రౌండ్ వాటర్ కాపాడుకునే ప్రయత్నాలు తీసుకోవాలి.



2లో



# నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులపై ఎక్కువ దృష్టి
- కొద్ది రోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం
- మరో సారి నిరుద్యోగ యువతకు శుభవార్త

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది.
మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలవడానికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది.
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది.
ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో లబ్దిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకునే లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు వస్తుంది.
ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీనుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలు మంజూరు చేస్తారు.

# నీటిని పొదుపుగా వాడుకుందాం



- భూగర్భ జలాలను కాపాడుకుందాం
- పొన్నం ప్రభాకర్ హైదారాబాద్ ఇన్‌చార్జి మంత్రి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని పొదువుగా వాడుకుందాం - భూగర్భ జలాలను కాపాడుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ నీటి దినోత్సవం మనం నీటి గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్న దినం
అందరం ఒక సంకల్పం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా. నీటిని పొదువుగా వాడుకుందాం వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం. అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి ఈ ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతున్న సందర్భంగా గ్రౌండ్ వాటర్ కాపాడుకునే ప్రయత్నాలు తీసుకోవాలి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స తీసుకుంటున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. రాష్ట్ర వ్యాప్తంగా నీటిని ప్రతి చుక్కను పొదువు చేసుకుంటూ కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్న. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అందరూ స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేయాలి. నీటిని పొదువు చేసే చర్యలు తీసుకోవాలి. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మనం ఒక సంకల్పం తీసుకొని ప్రతిజ్ఞ తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
పెద్దపల్లి ఆటో ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి
పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి బస్ స్టాప్ వద్ద ట్రాలి ఆటో బోల్తా పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన పై జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండడంతో అక్కడి వైద్యులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.
వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం
ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శుక్రవారం రాత్ర కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో పలు చోట్ల ధాన్యం తడిసిపోయిందని ,వడగండ్ల వాన వల్ల మామిడి , వరి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే అధికారులను పంపించి దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని కోరారు.. పంట దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# మిషన్ పరివర్తన్ కింద తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మారుస్తాం

- యువతకు కొత్త ఆశ: సైదాబాద్ అబ్జర్వేషన్ హెూమ్లో డీ-అడిక్షన్ సెంటర్
- డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్ లో డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ను మంత్రి సీతక్క ప్రారంభించారు.
మిషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా దేశంలోని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలను సహకారం చేస్తూ ముందుకు వెళుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు.
డి అడిక్షన్ సెంటర్ నిర్వహణ కోసం వికలాంగులు,వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ ద్వారా 13 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని భవిష్యత్తులో ఈ సెంటర్ కు ఎలాంటి ఇబ్బందులు కలకుండా నడపడానికి నిధులు మంజూరు చేసినట్టు సీతక్క తెలిపారు. డి-అడిక్షన్ సెంటర్ కోసం ప్రత్యేక మానసిక నిపుణుల ద్వారా మాదకద్రవ్యాలకు బానిసైన పిల్లకు కౌన్సిలింగ్,వైద్య చికిత్స,ఇతర అనేక సేవలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. త్వరలోనే డి-అడిక్షన్ సెంటర్ ను అన్ని అబ్జర్వేషన్ హోం లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. యువత మారకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా తమ లక్ష్యాలను సాధించడంలో నిమగ్నమై మారకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.




# పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవాస్తవాలని మంత్రి సీతక్క ఖండించారు. తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు. నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందాం. అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన సీతక్క. హైదరాబాద్ లో తిరిగే వాల్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా? రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్ లో తిరుగున్నట్లు ఉంది. బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసింది మీరు. వరి వేస్తే ఉరి అన్నది మీరు. ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు 1200 కోట్లు బోనస్ ఇచ్చింది. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తాం. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. భూమి లేని వాల్లకే కూలీ భరోసా ఇస్తున్నాం కొంత భూమి ఉన్న కూలీలకు ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క తెలిపారు.
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆహ్వానం :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మా ఇంటికి రావాలని ఆహ్వానం పలుకుతున్నా అన్నారు మంత్రి సీతక్క. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్ లోనే నేను నివసిస్తున్నాను. వైయస్ భవనంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నా. అది ప్రభుత్వం హయాంలో నిర్మించిన భవనమే. ఆ భవనంలోనే ఉంటున్నాను. మీలాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో నివసించడం లేదు. మా ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయి. మీ అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్న... మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదు. నాది నిరాడంబర జీవితం. నా కుమారుడు కూడా హన్మకొండ లోనే ఉంటాడు.నీ జీవన విధానము నా జీవన విధానము ప్రజలకు తెలుసు పాడి కౌశిక్ రెడ్డి అంటూ హితవు పలికారు.

# బీసీ బిల్లు కై కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- అన్ని రాజకీయ పార్టీల సలహాలను, సూచనలను గౌరవించాలి
- పార్టీలకతీతంగా ఏకమై బిల్లును ఆమోదింపజేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసే బాధ్యత మీది, ఉద్యమించే బాధ్యత మాది - గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలువునిచ్చారు. బీసీ బిల్లు కోసం పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలను గౌరవించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందేలా భవిష్యత్ కార్యాచరణ కోసం శనివారం కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఆర్. కృష్ణయ్యతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ బీసీ రిజర్వేషన్ లో స్థానిక సంస్థల్లో బి.సి.లకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లలో 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టి బిల్లు పాస్ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు ఇది బీసీల సమిష్టి పోరాట కృషి ఫలితం అని అన్నారు.. అలాగే ఈ బిసి బిల్లు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్లో ప్రవేశపెట్టి దీని షెడ్యూల్ 9 లో పొందుపరిస్తే తప్ప న్యాయపరమైన ఇబ్బందులు కాకుండా ఉంటుందని నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా కూర్చొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ బిల్లు పార్లమెంట్లో పాస్ అయ్యేంత వరకు అక్కడి నుండే తెలంగాణ పరిపాలన మొదలు పెట్టాలని అన్నారు. దీనికి ఉదాహరణగా జయలలిత గతంలో తమిళనాడు బీసీల కొరకు తమిళనాడు నుండి అఖిలపక్షాన్ని తీసుకొని వచ్చి ఢిల్లీలోనే ఉండి ఇక్కడ బిల్లు పాస్ అయ్యేంతవరకు తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేంతవరకు ఇక్కడే ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇదే సమయంలో ఈ బిల్లు కు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నామని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుజ కృష్ణ, నీలం వెంకటేష్ కోలా జనార్ధన్, జెల్ల నరేందర్ , రామకోటి , అనంతయ్య , భాగ్యలక్ష్మి , జల్లేపల్లి కిరణ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల జరిగితే

# దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం

- డీలిమిటేషన్ వలన దక్షిణాదికి నష్టం
- ఇది కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు
- నిధులు కేంద్రీకృతం కావడంతో పాటు.. ఆర్థిక నియంతృత్వానికి దారి తీస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: డీలిమిటేషన్ వలన దక్షిణాదికి జరగనున్న నష్టాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతంగా తెలియచెప్పారు. ఇది కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. నిధులు కేంద్రీకృతం కావడంతో పాటు.. ఆర్థిక నియంతృత్వానికి దారి తీస్తుందని దక్షిణాది భవిష్యత్తును కాలరాస్తుందని కేటీఆర్ వివరించారు. దేశం ప్రజాస్వామిక దేశమైనా భిన్న అస్తిత్వాలు, సంస్కృతులు కలిగిన ఒక సమాఖ్య రాష్ట్ర అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. కేవలం జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల గనుక జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉన్నది అని కేటీఆర్ అన్నారు. మనమందరం భారతీయులం.. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. విభిన్న భాషలు సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశం అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని కేటీఆర్ సూచించారు. చెన్నైలో జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది..
కేసీఆర్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారు. మెజార్టీ నియంతృత్వం మందబలం ఉన్నప్పుడు జరిగే నష్టాలు మా తెలంగాణ ప్రజలకు తెలుసు..తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీలో ఉన్న మందబలంతో పాటు సమైక్య రాష్ట్రంలోని మెజార్టీ నాయకత్వం పైన పోరాటం చేసి 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నాము. దీనివల్లనే 14 సంవత్సరాలు పట్టింది అనేక ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటాము. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది.. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించుకోవడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచి లెక్క పనిచేస్తుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.
వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు..
కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత డిలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. దేశ అభివృద్ధి కోసం పని చేసినందువలన ఈరోజు నష్టం జరుగుతుంది. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు. మందబలం ఉన్నందువలన నియంతృత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తూ దేశాన్ని వెనక్కి నడుస్తున్న రాష్ట్రాలకి ఈ డిలిమిటేషన్ విధానం లాభం చేకూరుస్తుంది. పరిపాలన ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి కానీ దానివల్లనే తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.
దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి..
దేశానికి 36 శాతం జిడిపిలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం మరింతగా పెరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు. కానీ ఈ మధ్యకాలంలో ఈ వివక్ష అన్యాయం మరింత పెరిగింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.
అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం..
ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దీన్ని మరింత పెంచేలా డీ లిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్ని ఉత్తరాదికే పరిమితం అవ్వడం ఇందుకు ఒక ఉదాహరణ. బీజేపీ సారథ్యంలోని కేంద్రం ఈ విధంగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం పైన వుండుపైన ఉప్పురుద్దినట్టుగా వ్యవహరిస్తున్నది. ఆదర్శవంతమైన సమైక్య రాష్ట్ర దేశంలో ఒక ప్రాంతం ఇంకో ప్రాంతం పైన ఆధిపత్యం చలాయించే విధంగా ఉండరాదన్నది ప్రజాస్వామ్యస్ఫూర్తి . ఇది కేవలం ఉత్తర దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ప్రాంతాలకు నష్టం జరుగుతున్న అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు.
చరిత్ర మనల్ని క్షమించదు
వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు ఇచ్చే అంశాన్ని మేము ఏమి వ్యతిరేకించడం లేదు కానీ.. నిధుల కేటాయింపుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. 1971 తర్వాత ఉన్న పార్లమెంటు సీట్లు కేటాయింపు తర్వాత జరిగిన జనాభా నియంత్రణ వలన ఈరోజు దక్షిణాదికి నష్టం జరగడం అన్యాయం. జనాభా నియంత్రణను దేశ అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమైనందువలన వారికి ఈరోజు డీలిమిటేషన్లో లబ్ధి జరగడం ఏ విధంగా కూడా సరైంది కాదు. ఇది దేశాన్ని వెనుక వేసిన వాళ్లకి రివార్డు ఇవ్వడం లాంటిది. దేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోయే 2047 నాటికి సూపర్ పవర్ కావాలి అంటే అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సాహం లభించాలి కానీ శిక్ష కాదు. డిలిమిటేషన్ అనేది ఆర్థిక అభివృద్ధి పరిపాలన అభివృద్ధి వంటి అంశాల పైన జరగాలి కానీ కేవలం పరిపాలన పైన కాదు. ఈ అంశంలో జరుగుతున్న నష్టం పైన మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదు. భవిష్యత్తు తరాలు ఈరోజు మన మౌనాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# డీలిమిటేషన్ సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా రేవంత్ రెడ్డి

- పునర్విభజనతో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు భారీ బహిరంగ సభ
- జాతీయ స్థాయిలో సమన్వయం..కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు సదస్సులో ఆమోదం...



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్లో వేదిక కానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా రెండో సదస్సును హైదరాబాద్లో నిర్వహిస్తామని, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సదస్సులో పాల్గొన్నవారంతా మద్దతు తెలపడంతో పునర్విభజన సదస్సు, సభకు హైదరాబాద్ వేదికగా మారనుంది. పునర్విభజనపై దక్షిణాదితో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల గళాన్ని బలంగా వినిపించేందుకు ఆయా రాష్ట్రాల్లోని అన్ని పార్టీల ఎంపీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలోనే అన్ని రాజకీయ పరమైన నిర్ణయాలు జరుగుతాయని, ఈ నేపథ్యంలో అక్కడ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ..పరస్పరం సమన్వయం చేసుకుంటూ.. భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎంపీలతో కూడిన కమిటీ పని చేయాలని, ఇందుకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రులు, నాయకులు అంగీకరించడంతో ఢిల్లీలో ఆ కార్యాలయం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి చరిత్ర.. వర్తమాన పరిస్థితులతో పాటు జనాభా దామాషా, ప్రొరేట్ ప్రకారం పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు, పంజాబ్, ఒడిశా నష్టపోయే తీరును సీఎం రేవంత్ రెడ్డి వివరించడంతో సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినా లోక్సభ సీట్లు పెంచకుండా శాసనసభ సీట్లు పెంచుకునే అవకాశం రాష్ట్రాలకు కల్పించాలని సీఎం సూచించడం ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. మహిళలకు 33 శాతం సీట్లు, ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సూచనలు చాలా అర్థవంతంగా ఉన్నాయని సదస్సులో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు.

# మంచి రోజులు వస్తాయి

- పార్టీలో కష్టపడి పనిచేయండి
- గులాబీ బాస్ కేసీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని మాజీ సీఎం, గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. పార్టీలో కష్టపడి చేయాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శనివారం గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య, శ్రీనివాస్ గౌడ్లు మాజీ సీఎం కేసీఆర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్గౌడ్, లావణ్య దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని వారిని ఆశీర్వదించారు. పార్టీలో కష్టపడి పనిచేయాలని తిరిగి మంచి రోజులు వస్తాయని వారికి సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల భవిష్యత్తుని దెబ్బతీసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని దళిత బహుజన పార్టీ జాతీయ కమిటీ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలువునిచ్చారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాతూ.. రాజ్యాంగ హక్కుల్ని సంక్షేమ హక్కులని ధ్వంసం చేసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి మనువాదప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆరోపించారు. దళితులకు భూమి పంచుతామని సింగరేణి ఆదాయంలో కార్మికులకు వాటాలు అందజేస్తామని. సూపర్ సిక్స్ అమలుపరుస్తామని దళిత బంధు కొనసాగిస్తామని ఆదివాసి ప్రాంతంలో పోడు భూములకు పట్టాలిస్తామని ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు విడుదల చేసి వారి సామాజిక ఆర్థిక జీవన అభివృద్ధికి కృషి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేశారని దళితుల ఓట్లతో ప్రధానంగా 26 మాల ఉపకులాల ఓట్లతో గద్దినెక్కిన రేవంత్ రెడ్డి ఎస్సీలు నుంచి దళితులను విభజించి ఆచరణలో వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. దళితుల పక్షాన అసెంబ్లీలో గళం వినిపించాల్సిన దళిత ఎమ్మెల్యేలు మంత్రులు భట్టి విక్రమార్క ,వివేక స్వామి. వినోద్ నాగరాజు ఐపీఎస్ తదితర మాల ప్రతినిధులు జాతికి వెన్నుపోటు పొడిచి రేవంత్ రెడ్డికి అమ్ముడు అయిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. దోపిడీకుల ప్రభుత్వ అధిపతులతో పాటు జాతి లోని దళారీ రాజకీయ పాలేర్లు వైఖిరి రితో జాతి భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు రాజ్యాంగ హక్కుల హక్కుల రక్షణ. సోషల్ జస్టిస్ సాధన సామాజిక రక్షణ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఐక్యంగా రాజ్యాధికార సాధన కోసం రాజకీయ పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరలో తెలంగాణలో జరిగే స్థానిక పంచాయతీరాజ్ మున్సిపల్ ఎన్నికలను దళిత బహుజన పార్టీ తరవున అభ్యర్థుల్ని ఎన్నికల్లోపోటీ చేయించి వారు గెలువునకు కృషి చేయడం ద్వారా దళితులు సత్తా చాటాలని వర్గీకరణ చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వాళ్ళకి మద్దతిచ్చిన బిజెపి బిఆర్ఎస్ కమ్యూనిస్టు తదితర మనువాదపార్టీలకు గట్టి సమాధానం చెప్పకపోతే దళిత జాతికి బానిసత్వం తప్పదని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మంచిర్యాల. పెద్దపల్లి జిల్లాల ఇన్చార్జులు మెచ్చుకోల రామచందర్. చప్పర్తి కరుణాకర్. పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ ఏరియా నాయకులు. పిట్ల ఈశ్వర్. అడ్వకేట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. మాలమహానాడు జాతీయ కమిటీ సభ్యులు నీరటి. శంకర్.పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్. అర్చన మాలమహానాడు జిల్లా నాయకులు లింగాల.జలపతి. పులి రాజారామ్. శంకర్. గవ్వల. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణపై కుట్రలు : కేసీఆర్ షాకింగ్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్దేనని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సింగిల్గా అధికారంలో వస్తామని ఉద్ఘాటించారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్హౌస్కు శనివారం కోరుకంటి చందర్ మహా పాదయాత్ర ద్వారా కేసీఆర్ ఫామ్హౌస్కు చేరుకున్నారు. పాదయాత్ర చేసి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు .ఈ సందర్భంగా కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. పదేళ్ల తమ హయాంలో తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు..తెలంగాణకు ఆనాడు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మోసం చేసిందని కేసీఆర్ విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ నేతలు పోరాడాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మీ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు.

# బిజెపిపై విషం కక్కేందుకే విపక్షాల చెన్నై సమావేశం

### కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజల్లో అపోహ సృష్టించేందుకే చెన్నైలో విపక్షాల సమావేశం ఏర్పాటు చేశారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డిఓ ప్రకటనలో తెలిపారు. శనివారం చెన్నైలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీని వ్యతిరేకించే పక్షాలు– కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, కమ్యూనిస్టులు సమావేశమవడం.. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా ఉంది. అసలు నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించాల్సిన విధి విధానాలు ఖరారు కానే కాలేదు, నియమ నిబంధనలు రూపొందించనే లేదు, కానీ దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ ఈ పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. పైకి నియోజకవర్గాల పునర్విభజన అని చెప్తున్నప్పటికీ, వాస్తవానికి వారి ఎజెండా బీజేపీపై విషం కక్కడమేననేది స్పష్టమవుతోంది. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో గ్యారెంటీల హామీల అమలు వైఫల్యాలతో కాంగ్రెస్, తమిళనాడులో అవినీతి కుటుంబ పాలనతో డీఎంకే తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కుంటున్నాయి. అటు బీఆర్ఎస్ అధికారం కోల్పోయి గత పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేకపోయింది, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ధైర్యం కూడా చేయలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించి, భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతున్నాయి. 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. వరుసగా మూడోసారి మోదీ అధికారంలోకి రావడమే కాదు, 15 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా, మరో 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్నాయి. బీజేపీ రోజురోజుకు విస్తరిస్తూ ఉంటే, కాంగ్రెస్ కుచించుకుపోతుంది. నేడు కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమితమైంది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో.. వివిధ ఎజెండాలతో సమాజంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 2016లో జే.ఎన్.యు లో తుక్డే తుక్డే గ్యాంగ్ ను ముందుపెట్టి విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఆ తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసింది. అవేవీ పారకపోవడంతో ఇప్పుడు డీలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ముందు పెట్టి ఉత్తర–దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబపాలనపై తీవ్ర వ్యతిరేకత ఉంది. రూ.700 కోట్ల లిక్కర్ కుంభకోణం సహా వరుసగా స్కాములు బయటపడడం ఆ వ్యతిరేకతను మరింత పెంచుతున్నాయి. ప్రజల మధ్య భావోద్వేగాన్ని రెచ్చగొట్టేందుకు జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతాన రుద్దుతున్నారని తప్పుడు కథనాన్ని తీసుకొచ్చారు. ప్రయివేటు స్కూళ్లలో ఇప్పటికే త్రిభాషా సూత్రం అమలవుతుండడంతో ప్రజలు వాస్తవం అర్థం చేసుకుంటున్నారు. దీంతో డీలిమిటేషన్ లో తమిళనాడుకు, దక్షిణాదికి అన్యాయం అవుతుందన్న మరో కృత్రిమ వాదాన్ని స్టాలిన్ సృష్టించారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు తదితర పక్షాలు తందానా అంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అన్న మా ఆరోపణలు నిజమని మరోసారి నిరూపితమైందన్నారు. మోదీ, బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక కాంగ్రెస్ తదితర బీజేపీ ప్రత్యర్థులు అర్థంలేని అంశాలను తెరపైకి తీసుకొస్తున్నాయి. ప్రజలెవరూ వీటిని విశ్వసించొద్దని కోరుతున్నాను. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ విధానానికి పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం, నియోజకవర్గాల పునర్విభజనతోనే కాదు, మరే విషయంలోనే దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి, ఏ ఒక్క ప్రాంతానికి అన్యాయం జరగనీయదని తాను హామీ ఇస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి దేవేంద్ర ప్రధాన్ మానవతావాది

### ధర్మేంద్ర ప్రధాన్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఇవాళ భువనేశ్వర్ లోని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పరామర్శించారు. ఇటీవలే ధర్మేంద్ర ప్రధాన్ తండ్రి, మాజీ కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ పరమపదించిన నేపథ్యంలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి శనివారం, భువనేశ్వర్ లోని ప్రధాన్ నివాసంలో వారి తండ్రి చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రధాన్ తోపాటు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడారు. భారతీయ యువ మోర్చాలో పనిచేస్తున్న సమయంలో దేవేంద్ర ప్రధాన్ వంటి గొప్ప నేతతో కలిసి పనిచేసే అదృష్టం నాకు కలిగింది. పార్టీ జాతీయ స్థాయి కార్యక్రమాల్లో వారిని నేరుగా కలిసే అవకాశం వచ్చేది. ఈ సందర్భాల్లో వారి నుంచి చాలా అంశాలను నేర్చుకున్నాను.

వారు గొప్ప మానవతావాది, సహృదయ నేత. కార్యకర్తలను మరీముఖ్యంగా యువ నాయకులను ఎప్పుడూ ప్రోత్సహించేవారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన దేవేంద్ర రాజకీయాల్లోనూ అంతే హుందాగా వ్యవహరించారు. అటల్ బిహారీ వాజపేయి కార్యక్రమాల్లో, ఎల్ కే అద్వాణీ యాత్రల్లో దేవేంద్ర ప్రధాన్ కీలక పాత్ర పోషించేవారు. వివిధ కార్యక్రమాల్లో వారితోపాటు పాల్గొన్నందునే వారితో నాకు సత్సంబంధాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. అలాంటి గొప్ప వ్యక్తి మన నుంచి దూరం కావడం బాధాకరం.

ఆయన కుమారుడు ధర్మేంద్ర ప్రధాన్, నేను కేంద్ర మంత్రి వర్గంలో పనిచేస్తున్నాం. గతంలో మేమిద్దరం బీజేవైఎంలోనూ కలిసి పనిచేశాం అని అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున, తెలంగాణ బీజేపీ తరఫున దేవేంద్రప్రధాన్ గారికి వినమ్ర శ్రద్ధాంజలి అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బీసీ ఉద్యమానికి న్యాయవాదులు

- బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాల్సి ఉంది
- మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీ న్యాయవాదుల సమ్మేళనం
- కార్యక్రమానికి హాజరైన బీసీ న్యాయవాదులు
- కులాలకు అతీతంగా ఏకమవుదాం
- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దాం
- బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకుందాం
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన న్యాయవాదులు
- బీసీ ఉద్యమానికి మేము సైతం అంటున్న న్యాయవాదులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ న్యాయవాదులు ముందుకు వచ్చారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ బీసీలకు రావలసిన రాజకీయ వాటా రాకపోవడం తో జరుగుతున్న బీసీ ఉద్యమం లో భాగంగా న్యాయవాదులు మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి అని అభిప్రాయపడుతున్నారు. మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీ న్యాయవాదుల సమ్మేళనం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నాగోల్ లో జరిగింది. కార్యక్రమానికి హాజరైన బీసీ న్యాయవాదులు కులాలకు అతీతంగా హాజరయ్యారు.

బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దాం అని ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీసీల రాజ్యాధికారంతోనే బీసీ కులాలకు రాష్ట్రంలో న్యాయం జరుగుతుందన్న అభిప్రాయానికి వచ్చారు. మన ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వెల్ కం అడ్రస్ చేశారు. గురువయ్య గౌడ్ వ్యవహరించారు. సభాధ్యక్షులుగా భూరం శంకర్ మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు (సీనియర్ న్యాయవాది) మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతం జనాభా వున్న బీసీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారు కానీ రాజకీయ అవకాశాలు కల్పించకపోవడం వల్ల సుమారు 70 కి పైగా కులాలు ఇంతవరకు చట్టసభల్లో కి వెళ్లకపోవడం బీసీలు చేసుకున్న దురదృష్టమని అన్నారు.

బీసీలు అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పురోభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని దీనికోసం తాము బీసీ ఉద్యమానికి పూర్తి మద్దతిస్తామని న్యాయ పోరాటానికైనా ముందు వరుసలో ఉంటామన్నారు. కార్యక్రమానికి హాజరైన మన ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నరసింగరావు మాట్లాడుతూ మన ఆలోచన ఆధ్వర్యంలో గత నెలలుగా మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీ సామాజిక, సంస్కృతిక, బలమైన బీసీ భావజాలా ఉద్యమాన్ని నిర్మించాలనే సంకల్పంతో బీసీల లోని, మేధావులు, విద్యావేత్తలతో, రిటైర్డ్ ప్రొఫెసర్, ఉద్యోగుల తో, ప్రముఖ బీసీ మహిళలతో, అనేక సమావేశాలు మన ఆలోచన ప్రధాన కార్యాలయం నాగోల్ లో నిర్వహించడం జరుగుతుంది.

అందులో భాగంగా బీసీ న్యాయవాదుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన న్యాయవాదులందరూ ముక్త కంఠంతో భవిష్యత్తులో మన ఆలోచన ఆధ్వర్యంలో జరిగే బీసీల సామాజిక, సంస్కృతిక, బలమైన బీసీ భావజాలా ఉద్యమాన్ని తమతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ న్యాయవాదులను కూడా పాలుపంచుకునేలా చేసి, రాజ్యాంగపరంగా బీసీలకు రావాల్సిన హక్కుల కోసం, బీసీ ఉద్యమకారులపై కేసులపై చట్టసభల్లో న్యాయపోరాటం చేస్తామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో గడ్డం నరసింహా గౌడ్, దొంత ఆనందం, నేరెళ్ల దేవేందర్, న్యాయవాదులు పగిడిమర్రి విశ్వం, వర్కాల రాజు, జెల్ల రమేష్ ముదిరాజ్, దుద్దిల్ల నర్సింహా గౌడ్, ప్రొఫెసర్ సత్యనారాయణ, అశోక్, దేవరాజు, జనార్దన్ గౌడ్, బీసీ న్యాయవాదులు, మన ఆలోచన సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమం బలోపేతం కోసమే మన ఆలోచన

### మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు

బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకే మన ఆలోచన ను స్థాపించామని మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల దాటినప్పటికీ దేశంలో ఇంకా అసమానతలు అవమానాలు అవరోధాలు కొనసాగుతూనే ఉన్నాయని ప్రధానంగా బీసీ కులాలు ఇంకా ఆర్థిక స్థితిగతుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. అత్యధిక జనాభా ఉన్న బీసీ కులాలు రాజకీయంగా చైతన్య కాకపోవడం మూలంగా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే రాజకీయ పార్టీల ప్రతినిధులు బీసీల కోసం వారి అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని అన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగుతామన్నారు. 9 నెలల క్రితం మన ఆలోచన స్థాపించి సమాజంలోని అన్ని బీసీ కులాలను ఐక్యం చేయడంతో పాటు వివిధ కుల సంఘాలు, ప్రొఫెసర్లు, మేధావులు, ఆలోచనపరులు, కవులు, కళాకారులు, మహిళలు, ఉద్యమకారులు, న్యాయవాదులను ఏకం చేస్తూ వారి ఆలోచనలతో మన ఆలోచన ముందుకు తీసుకెళ్తామన్నారు. భవిష్యత్తులో సైతం జర్నలిస్టుల సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ కులాలను జాగృతం చేస్తూ బీసీ రాజ్యాధికారిని సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను : తేల్చిచెప్పేసిన బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపికపై కేంద్రమంత్రి బండి సంజయ్ క్లారిటీ ఇచ్చేశారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారానికి చెక్ పెట్టేశారు కేంద్రమంత్రి. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగనుంది. ఈ పదవి కోసం పార్టీలోని ఆశావాహులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఆ పదవి తమకే రావాలని పలువురు సీనియర్ నేతలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా... తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడి పదవిపై వస్తున్న వార్తలకు కేంద్రమంత్రి ఫుల్స్టాప్ పెట్టేశారు. నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్గా ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు.

బండి సంజయ్ మాట్లాడుతూ డీలిమిటేషన్పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరోవైపు రాజాసింగ్ కూడా తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడికి సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు నూతన అధ్యక్షుడిని ఎవరు నియమిస్తారని ప్రశ్నించారు. స్టేట్ కమిటీ నియమిస్తే మాత్రం ఆ అధ్యక్షుడు రబ్బరు స్టాంప్ అంటూ కామెంట్స్ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే




- స్థానిక సంస్థలతోపాటు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి, రిజర్వేషన్లు అమలు చేయిస్తాం
- 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా రేవంత్ సర్కార్ కుట్ర చేస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునేందుకే కేంద్ర ప్రభుత్వంపై నెట్టుతుంది
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య
- త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం: రాజారాం యాదవ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కులగణన లెక్కల ఆధారంగా తక్షణమే స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ బిల్లు–స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో తక్షణమే రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమ కార్యాచరణ అనే అంశంపై బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను మోసం చేసేందుకే కేంద్రంపైకి నెడుతోందని ఆయన ఆరోపించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రెండు జీవోలు తెచ్చి స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. అవసరమైతే కోర్టుల్లో న్యాయపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం దిగొచ్చి రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలంటే కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా బీసీ వర్గాలన్నీ ఒక్క తాటిపైకి రావాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సంఘాలు, కుల సంఘాలు, పార్టీల వారిగా బీసీలను విడగొట్టే కుట్ర చేస్తున్నారని ప్రముఖ రచయిత జూలరి గౌరీ శంకర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నుంచి బిసి ఉద్యమం ఢిల్లీకి పోరాటం కొనసాగించాలని సూచించారు. కేవలం స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాల్లోనే కాకుండా చట్టసభల్లోనూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వచ్చేంతవరకు పోరాటం చేయాలని ఆకాంక్షించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ.. రిజర్వేషన్లను అమలు చేసే బాధ్యత నుంచి తప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పాట పాడుతున్నారని ఆరోపించారు. కొంతమంది తాబేదారులను పెట్టుకొని సన్మానాలు, చప్పట్లు కొట్టించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసలు బీసీ ఉద్యమం అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థలతోపాటు విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కేవలం కులగణన చేసి చేతులు దులుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని బీసీ సమాజానికి తెలియజేస్తామన్నారు. కోర్టుల బూచి చూపి.. 9వ షెడ్యూల్ పేరుతో బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. రాబోయే రోజుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం రాష్ట్ర రాజధాని నుంచి గ్రామాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, దీనికి బీసీ సంఘాలు, కుల సంఘాలు, పార్టీలకతీతంగా బీసీలంతా కలిసి రావాలని రాజారామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సామాజిక ఉద్యమకారుడు విజిఆర్ నారగోని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని మరోసారి నిరూపించుకుందని అన్నారు. స్వాతంత్ర్యం నుంచి బీసీలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ కి పార్టీకి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కులగణన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం ఎందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం లేదని ప్రశ్నించారు. కేవలం 42 శాతం రిజర్వేషన్ల అమలు నుంచి తప్పించుకునేందుకే ఢిల్లీ నాటకం ఆడుతున్నారని నారగోని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే శాస్త్రీయమైనదని అభిప్రాయపడ్డారు. 42% రిజర్వేషన్ల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దిగి రావాలంటే గ్రామస్థాయి వరకు బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని సూచించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతామని హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరులు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో విద్యావేత్త పోటీ పరీక్షల అధ్యాపకుడు అశోక్ సార్, ఎంబిసి కులాల జాతీయ కన్వీనర్ కొండూరి సత్యనారాయణ, బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రాంకోటి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, పద్మశాలి సంఘం నాయకులు శ్రీనివాస్ నేత, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, బీసీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కర్నాటి శ్రీనివాస్, అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, విద్యార్థి, నిరుద్యో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు మంత్రికి ఆహ్వానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శ్రీరామనవమి వేడుకలకు మంత్రి పొంగులేటి తో పాటు ఎమ్మెల్యేలకు ఆహ్వానించారు భద్రాచలం దేవస్థానం అధికారులు. భద్రాచలంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానించారు. రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఫైనాన్స్ స్పెషల్ సీఎస్ రామ కృష్ణ రావులకు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, భద్రాచలం ఈ ఓ రమాదేవి, వేద పండితుల ఆహ్వానం పలికారు. అసెంబ్లీ లాబీ లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా పలువురు మంత్రులును కలిసి అధికారులు ఆహ్వానం అందించారు.

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో

### మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(శనివారం) అసెంబ్లీ మీడియా పాయింట్లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీశ్రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలకు అబద్ధాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీశ్రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

### తమిళనాడులో రాజకీయ పార్టీల సమావేశం

## రాద్ధాంతం మాత్రమే




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయలేదని,పిల్ల పుట్టకముందే కుళ్ళ కుట్టినట్టు ఉంది ప్రతిపక్షాల తీరు. ఈ రాద్ధంతం సరికాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.ప్రాంతీయ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్ని కేంద్రప్రభుత్వం మీద ఎగదోసి పబ్బం గడుపుకొనే ప్రయత్నం తప్ప మరోటి కాదు. వీరికి నిజాయితీ, చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయాలకోసం రెచ్చగొడుతున్నారు. వీరికి నీతి జాతి లేదు. కాంగ్రెస్, బిఆరెస్ ఒకే తాను ముక్కలు అధికారం కోసం అర్రులు చాచే వాళ్లు. బీజేపీ ప్రజలకోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారు. రేవంత్ రెడ్డి ఎన్ని సభలైనా పెట్టుకోవచ్చు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలకి ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవు. ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు.బీజేపీ ప్రోగ్రసివ్ గా ఆలోచిస్తింది.. ప్రోగ్రసివ్ స్టేట్స్ కి మద్దతుగా ఉంటుంది. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలను నమ్మి మీటింగ్ పెట్టడం సరికాదు. హిమాచల్ ప్రదేశ్ లో ఇలానే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసింది ఇప్పుడు కుప్పకూలిపోయింది. తెలంగాణలో కూడా ఈ అబద్ధపు ప్రచారాలు నిలవరించే ప్రయత్నం చేశాం.. ఆర్థిక పరిస్థితి చూసి హామీలు ఇవ్వండి అని చెప్పాం కాని ఇచ్చారు.గొప్ప రాష్ట్రంగా ఉన్న కర్ణాటకని కాంగ్రెస్ ఖతం పట్టించిందని, ఇలా రాష్ట్రాలను దిగజార్చి.. ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పులు పుట్టని రాష్ట్రాలలుగా చేశారు.ముందు దానిమీద దృష్టి పెట్టి మంచి పాలన అందించండి. ఇచ్చిన హామీలు అమలు చేయండి. అదిలాబాదు పార్లమెంట్ లో 14 లక్షల ఓట్లు ఉన్నాయి. మల్కాజిగిరిలో 38 లక్షల ఓట్లు ఉన్నాయి. పట్టణీకరణ చాలా వేగంగా జరుగుతుంది. ఈ అంతరాన్ని సరిచేయాల్సిన అక్కర ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ అబద్ధపు ప్రచారాలు చేశారు. ఆ శక్తి ఎవరికీ లేదు సాధ్యం కాదని తెలిసినా కూడా మోసకారులు, అబద్ధాల కోరులు ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తారు. ఆ ఒక్క ఉదాహరణ చాలు. సీట్లు తగ్గుతాయనిది కూడా అలాంటి ప్రచారం మాత్రమే అన్నారు.

## మెట్రో ప్రయాణికులకు శుభవార్త

### రైళ్ల ప్రయాణ వేళలు పొడిగింపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో ప్రయాణీకులకు అదిరిపోయే న్యూస్. రైళ్ల ప్రయాణవేళలు పొడిగిస్తున్నట్లు మెట్రో కీలక నిర్ణయం ప్రకటించింది. ఇప్పటి వరకూ రాత్ర 11 గంటలకే వరకే చివరి మెట్రో రైలు ఉండేది. కానీ, మార్చి 22 నుంచి కొత్తగా ప్రకటించిన టైమింగ్స్ అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ మెట్రో ప్యాసింజర్లకు శుభవార్త. మార్చి 22 నుంచి రైలు ప్రయాణ వేళలను పొడిగిస్తున్నట్లు మెట్రో కీలక ప్రకటన చేసింది. ఇన్నాళ్లూ చివరి రైలు 11 గంటల వరకే ఉండేది. ఇప్పుడా సమయాన్ని మరో గంట పెంచింది. అంటే ఇప్పటినుంచి లాస్ట్ ట్రైన్ రాత్ర 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యస్థానం చేరుకుంటుంది. ఐపీఎల్–2025 సీజన్ ప్రారంభం కావడంతో ఈ మార్పులు చేస్తున్నట్లు హైదరాబద్ మెట్రో రైలు యాజమాన్యం ప్యాసింజర్స్ కోసం ఈ బంపర్ ఆఫర్ ప్రకటించింది. అయితే, ఈ సౌలభ్యం కేవలం ఈ మెట్రో లైన్లలోనే అందుబాటులో ఉంటుంది. ఐపీఎల్ 2025 సీజన్ మొదలైన నేపథ్యంలో ప్యాసెంజర్ల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం తీసుకుంది.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ట్రంప్ ఇరాన్ కనుక అణుఒప్పందానికి సిద్ధంగా లేకపోతే దానికి ప్రతిచర్యగా అమెరికా సైన్యాన్ని ఉపయోగించవచ్చు అని ఆ దేశ నేతను బెదిరించే ప్రయత్నం చేసారు. ఇప్పటికే మొండిగా ట్రంప్ కు వ్యతిరేక శక్తిగా తయారవుతున్న ఆయతుల్లా అలీ ఖామెనై మాత్రం అమెరికాను ఏం చేసుకుంటావో చేసుకో, ఏమి చేసినా మేము మాత్రం ఊరుకునేది లేదు,దెబ్బకు దెబ్బ వడ్డిస్తాం అని గట్టిగానే చెప్పారు. ఇరాన్ %-%అమెరికా మధ్య సంబంధాలలో ఎప్పుడూ ఎదో ఒక ఉద్రిక్తత ఉంటూనే ఉంది. ప్రస్తుత సుప్రీమ్ లీడర్ కు అమెరికా పట్ల మొదటినుండి సానుకూల అభిప్రాయం లేదు. గతంలో మొహమ్మద్ మోస్సాదేఖ్ అనే ప్రజాస్వామ్య ప్రధానిని సి ఐ ఏ (సెంట్రల్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ)సహాయంతో అమెరికా గద్దె దించేసింది.ఈ కుట్రలో షా మొహమ్మద్ రిజా పహ్లవిను మళ్లీ అధికారంలోకి తెచ్చారు.షా పరిపాలనలో నిర్బంధాలు, దౌర్జన్య పాలన ఎక్కువై, ప్రజలు తిరగబడటానికి కారణమైంది. షా అమెరికాకు మిత్రుడిగా ఉన్నాడు, కానీ ఇరాన్ ప్రజలకు నియంతగా మారాడు.సావక్ అనే రహస్య పోలీసు విభాగాన్ని ఉపయోగించి ఇరాన్ ప్రజలను తీవ్రంగా అణచివేశాడు.అయతుల్లా ఖామెనై అప్పట్లో షా పాలనకు వ్యతిరేకంగా పోరాడి, జైలు శిక్ష అనుభవించాడు.ఇది అతనిలో అమెరికా అంటే ద్వేషం పెరగడానికి ప్రధాన కారణం. ఇరాన్ సిద్ధాంత చరిత్రను గమనిస్తే ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్గా మారిన తర్వాత, పశ్చిమ దేశాలను పూర్తిగా తిరస్కరించింది. ఈ సమయంలోనే అమెరికాను "గ్రేట్ శాతాన్" (అతి పెద్ద

## అమెరికాతో కయ్యానికి ఇరాన్?

రాక్షసుడు) అని అమెరికాను విమర్శించడం ప్రారంభమైంది. అమెరికా ఏ దేశంలోనైనా జోక్యం చేసుకుంటుందని ఖామెనై నమ్మడమే కాకుండా,ఇస్లామిక్ పాలనకు అమెరికా ఒక అడ్డంకిగా ఉన్నట్టు భావిస్తున్నాడు. పశ్చిమ దేశాల సంస్కృతి ఇస్లామిక్ సంప్రదాయాలను అమెరికా నాశనం చేస్తుందనే భయం ఇరాన్ నాయకత్వానికి ఉంది. ఇక ఇరాన్ కు అమెరికాతో ఉన్న అతి పెద్ద సమస్య అణుశక్తి అభివృద్ధి విషయం. ఇరాన్ స్వయం శక్తిగా ఎదగాలన్న ఆలోచనతో అణుశక్తి విషయంలో తన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడానికి ఎప్పటినుండో ప్రయత్నిస్తూనే ఉంది. అమెరికా మాత్రం ఇది అణ్వాయుధ తయారీకి దారి తీస్తుందంటూ నిరోధిస్తోంది.దీంతో అమెరికా ఇరాన్పై కఠిన ఆంక్షలు (సాంక్షన్స్ ) విధించింది. ఇరాన్ మధ్యప్రాచ్యంలో హిజ్బుల్లా , హౌతీలు , షియా మిలీషియా లాంటి సమూహాలకు మద్దతు ఇస్తోంది.ఇది అమెరికా మిత్ర దేశాలైన ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యు ఏ ఈ లకు నష్టం కలిగిస్తోంది.దీని వల్ల అమెరికా-ఇరాన్ మధ్య మరింత విభేదాలు పెరిగాయి.

హౌతీలు అనేవారు యెమెన్లోని ఒక తిరుగుబాటు గ్రూప్.వీరు ఇరాన్ మద్దతుతో యెమెన్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇరాన్ హౌతీలకు ఆయుధాలు, శిక్షణ అందిస్తోందని అమెరికా ఆరోపిస్తోంది.హౌతీలు సౌదీ అరేబియా పై మరియు రెడ్ సీ వ్యాపార మార్గాలపై దాడులు చేస్తున్నాయి. అమెరికా, సౌదీ అరేబియా హౌతీలపై ఎదురుదాడులు చేస్తున్నాయి.ట్రంప్ తిరిగి అధికారంలోకి రాగానే హౌతీలపై కఠినంగా వ్యవహరించాలనే ఆలోచనలో ఉన్నాడు. అమెరికా అదనంగా మరో ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్ను మధ్యప్రాచ్యంలోకి పంపించింది. ఇది ఇరాన్కు పెద్ద హెచ్చరిక కూడా. మొత్తం మీద 1953 లో అమెరికా చేసిన కుట్ర,1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత పశ్చిమ దేశాలపై వచ్చిన వ్యతిరేకత,అణు కార్యక్రమంపై అమెరికా విధిస్తున్న ఆంక్షలు ,హౌతీలకు మద్దతు ఇస్తున్నందుకు అమెరికా బెదిరింపులు పంపడం,మధ్యప్రాచ్యంలో తన స్వయం ప్రతాపాన్ని నిలుపుకోవాలనుకోవడం వల్లబీ ఈ అమెరికా చర్యలన్నీ కూడా ప్రస్తుత ఇరాన్ నాయకుడి కోపానికి కారణాలు. ఇరాన్ బలమైన దేశం, ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాను కూడా ధైర్యంగా ఎదుర్కోగలనన్న ధీమాతోనే వ్యవహరిస్తూ ఉంది. ఇప్పుడు తాజాగా ఆ దేశ నాయకుడి స్పందన దానికే సంకేతం కూడా. సైనిక శక్తి,ఆర్థిక శక్తి,ప్రాంతీయ ప్రభావం వంటి బలమైన ఆయుధాలతో ఇరాన్ అమెరికాను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూ ఉంది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (ఐ ఆర్ జి సి ) అనేది ఒక బలమైన సైనిక విభాగం.ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ ప్రపంచ స్థాయిలో అత్యంత శక్తివంతమైనదిగా ఉంది. ఇరాన్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద చమురు నిల్వలు కలిగి ఉంది.చమురు ఆదాయంతో ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తోంది. మధ్యప్రాచ్యంలో హిజ్బుల్లా, హౌతీలు, ఇరాక్ షియా మిలీషియా వంటి గ్రూపుల ద్వారా బలమైన గ్లోబల్ నెట్వర్క్ను కలిగి ఉంది.ఈ ప్రభావం అమెరికా వ్యూహాలకు అడ్డుగోడగా మారుతోంది. ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ప్రపంచాన్ని కూడా అతలాకుతలం చేసే అవకాశం ఉంది. ఇరాన్ ప్రపంచంలోని ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలలో ఒకటి. అమెరికా ఇరాన్పై ఆంక్షలు విధించినప్పుడు లేదా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, చమురు సరఫరా కొరత ఏర్పడుతుంది. దీని ఫలితంగా చమురు ధరలు పెరుగుతాయి, ఇది అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలపై భారాన్ని పెంచుతుంది.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలకు అధిక వ్యయ భారం ఏర్పడుతుంది.చమురు అధిక ధరల వల్ల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరుగుతుంది.

ఇరాన్, అమెరికా మధ్య నెలకొన్న విభేదాలు మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాన్ని పెంచుతాయి. ముఖ్యంగా ఇరాన్ అనుబంధ గ్రూపులు, ఉగ్రవాద సంస్థలు అమెరికా మిత్రదేశాలపై దాడులు చేయవచ్చు.అమెరికా మిత్రదేశాలైన ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యు ఏ ఈ వంటి దేశాల్లో రక్షణ ఖర్చులు పెరుగుతాయి. హార్ముజ్ జలసంధి ద్వారా జరిగే చమురు సరఫరా భద్రత ప్రమాదంలో పడుతుంది.ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు స్టాక్ మార్కెట్లు క్షీణిస్తాయి. అంతర్జాతీయ పెట్టుబడులు అనిశ్చితంగా మారి, దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. అమెరికా ఆంక్షల వల్ల ఇరాన్తో వ్యాపారం చేసే దేశాలకు కూడా నష్టాలు వాటిల్లుతాయి. ఇరాన్కు అనుబంధ మిలిటెంట్ గ్రూపులు అమెరికా మిత్రదేశాలపై దాడులు చేయడం పెరిగే అవకాశం ఉంటుంది. ఇరాన్పై ఆంక్షల వల్ల అక్కడ ఆర్థిక అస్థిరత పెరిగి, నిరుద్యోగిత వల్ల ఉగ్రవాద సంస్థలకు యువత ఆకర్షితులవ్వడం జరుగుతుంది. అమెరికా, ఇరాన్ మధ్య వివాదాలు ప్రపంచ రాజకీయ సమీకరణాలను మారుస్తాయి. చైనా, రష్యా లాంటి దేశాలు ఇరాన్కు మద్దతుగా నిలబడటం ద్వారా ప్రపంచ రాజకీయ సమతుల్యత మారుతుంది. ఈ క్రమంలో ఇప్పుడు ఇరాన్ హెచ్చరికకు అమెరికా ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

# మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ వరమా?భారమా?

- నానాటికి తగ్గుతున్న ప్రజల కొనుగోలు శక్తి
- అసలు పొదుపు అనే మాట మరచిన జనం చాలామంది
- ఉద్యోగాల సృష్టి - వేతనాల పెంపు జరగక ఇబ్బందులు
- దేశీయ కారణాలతో ఇప్పటికే ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలు
- ఇప్పటికే మధ్యతరగతి ప్రజలు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారన్నది సుస్పష్టం

**తేజస్వి**
**హైదరాబాద్**




భారతదేశంలో మధ్యతరగతి చాలా కాలంగా దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. కానీ, గత కొన్ని సంవత్సరాలుగా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోంది, అలాగే సేవింగ్స్ (మొత్తపులు) చేయడం కష్టంగా మారింది. ఈ 2025-26 బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి ప్రజలకు పన్ను సడలింపులు ప్రకటించారు. అయితే, ఈ సడలింపులు ఉన్నప్పటికీ, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల పరిస్థితి పెద్దగా మారినట్టు కనిపించడం లేదు . ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ధనికులు మాత్రమే ఎక్కువగా కొనుగోళ్లు చేయడానికి కారణాలు ఏమిటి?అసలు ఈ బడ్జెట్ ఎలా పరోక్షంగా మధ్యతరగతి ప్రజల జీవితాల్లో సంక్షోభం సృష్టిస్తూ ఉంది? ఈ బడ్జెట్ మధ్యతరగతి వారికి వరమా?భారమా?

మొదటగా, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గమనిస్తే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో, వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు కార్పొరేట్ పన్నులను మించి ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు ₹1,156,000 కోట్లుగా ఉండగా, కార్పొరేట్ పన్నులు ₹1,042,830 కోట్లుగా ఉన్నాయి. ఇది మధ్యతరగతి ప్రజలు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారని సూచిస్తుంది. 2019-20 లో, కార్పొరేట్ పన్నులు తగ్గించబడ్డాయి, ఇది కంపెనీల లాభాలను పెంచింది. అయితే, ఈ లాభాలు ఉద్యోగాల సృష్టి లేదా వేతనాల పెంపులో ప్రతిఫలించలేదు. 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం, 33,000 కంపెనీల లాభాలు నాలుగు రెట్లు పెరిగినా, నియామకాలు మరియు వేతనాల పెరుగుదల తక్కువగానే ఉంది. దీంతో, మధ్యతరగతి ప్రజల ఆదాయం స్థిరంగా ఉండి, వారి కొనుగోలు శక్తి తగ్గింది.

మధ్యతరగతి ప్రజలు కొనుగోలుపై జి ఎస్ టి చెల్లించాల్సి వచ్చింది, కానీ కార్పొరేట్లు మాత్రం ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందుతాయి. అంటే, కార్పొరేట్లు తమ వ్యయాలపై చెల్లించిన జి ఎస్ టి ని తిరిగి పొందగలవు, కానీ వ్యక్తులు ఆ అవకాశం లేకుండా, పూర్తి జి ఎస్ టి భారం మోయాల్సి ఉంటుంది. ఇది మధ్యతరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం సృష్టించింది.

అంతర్జాతీయ మరియు దేశీయ కారణాల వల్ల, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. అయితే, మధ్యతరగతి వేతనాలు స్థిరంగా ఉండటం లేదా స్వల్పంగా పెరగడం వల్ల, వారి కొనుగోలు శక్తి తగ్గింది. ఇది వారి ఆదాయం , ఖర్చుల మధ్య వ్యత్యాసాన్ని పెంచింది.ప్రభుత్వం అందించే సేవలు, ముఖ్యంగా ఆరోగ్యం మరియు విద్య, తక్కువ నాణ్యతతో ఉండటం వల్ల, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ సేవలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇవి అధిక ఖర్చుతో ఉంటాయి, ఇది వారి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని తీసుకుంటుంది. దీంతో, వారి ఆదాయం తగ్గిపోతుంది, ఇది వారి కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది.

కార్పొరేట్ పన్ను తగ్గింపులు, పెట్టుబడులపై పన్ను సడలింపులు వంటి విధానాల వల్ల ధనికులకు లాభపడుతున్నారు. వారి ఆదాయం, సంపద పెరుగుతుండటంతో, వారు అధిక ఖర్చులు చేయగలరు. ఇది ఆస్తి, విలాసవంతమైన వస్తువులు, మరియు ఇతర ఖరీదైన వస్తువుల కొనుగోలులో ప్రతిఫలిస్తుంది.

ఇతర కారణాలను గమనిస్తే ద్రవ్యోల్బణం ముఖ్య కారణం. ద్రవ్యోల్బణం అంటే ధరల పెరుగుదల. దీని కారణంగా, ఒకప్పుడు కొంత రుసుముతో కొనుగోలు చేసిన వస్తువులు, సేవలు ఇప్పుడు మరింత ఖరీదుగా మారాయి. కూరగాయలు, నిత్యవసరాలు, పాల ఉత్పత్తులు, గ్యాస్, బియ్యం, గోధుమ వంటి తినుబండారాల ధరలు గణనీయంగా పెరిగాయి.ఉదాహరణకు, ఒకప్పుడు ₹50కి లభించిన టమోటా, కొన్నిసార్లు ₹100 పైగా వెళ్లడం జరిగింది.మధ్యతరగతి ప్రజలు అవసరాలను తగ్గించుకోవడం లేదా తక్కువ నాణ్యత గల వస్తువులను కొనుగోలు చేయడం తప్పనిసరి అయ్యింది. ఇంధన ధరల పెరుగుదల అంటే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి.ఇంధన ధరలు పెరిగితే పరిమాణికమైన వస్తువుల రవాణా ఖర్చులు పెరిగి మార్కెట్లో ధరలు మరింత పెరుగుతాయి. ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల ఫీజులు అధికమవ్వడంతో మధ్యతరగతి కుటుంబాలు నాణ్యమైన విద్యను అందించడంలో కష్టపడుతున్నాయి.వైద్య ఖర్చులు పెరగడంతో కుటుంబ బడ్జెట్పై భారంగా మారింది.

ద్రవ్యోల్బణం పెరిగినా, ఉద్యోగస్తుల వేతనాలు ఆ స్థాయిలో పెరగడం లేదు.ఉద్యోగాలలో సగటు వేతన పెరుగుదల కేవలం 3-5% మాత్రమే ఉండగా, ద్రవ్యోల్బణం 7-10% పెరిగింది.దీని వల్ల నిజమైన ఆదాయం తగ్గిపోతుంది, అంటే ఉద్యోగస్తులకు పెరిగిన వేతనంతోనూ జీవిత ఖర్చులను సమతుల్యం చేసుకోవడం కష్టమవుతుంది.కొత్త ఉద్యోగావకాశాలు తగ్గిపోతూ ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో నియామకాలు మందకొడిగా మారాయి.ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోవడంతో స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు తగ్గిపోతున్నాయి. దీనికి తోడు ప్రత్యక్ష పన్నుల్లో రాయితీలు కనిపించినా పరోక్ష పన్నుల భారం మాత్రం మధ్యతరగతి ప్రజలకు తప్పడం లేదు.

అప్పులు పెరగడం కూడా ఒక ముఖ్య కారణంగా పరిగణించవచ్చు. ఇండ్లు కొనుగోలు చేయడం మధ్యతరగతి ప్రజలకు పెద్ద స్వప్నం. కానీ, రియల్ ఎస్టేట్ ధరలు అధికంగా పెరగడంతో ఇంటిని కొనడం చాలా కష్టంగా మారింది.ఇంట్రెస్ట్ రేట్లు పెరగడం వల్ల హౌసింగ్ లోన్ ఈ ఎం ఐ లు పెరిగాయి. ప్రైవేట్ కాలేజీల ఫీజులు అధికంగా ఉండటంతో విద్యా రుణాలు తీసుకునే వారి సంఖ్య పెరిగింది.మంచి ఉద్యోగం రాకపోతే, ఈ రుణ భారం కుటుంబాలకు తలనొప్పిగా మారుతోంది. ఖర్చులు ఎక్కువ కావడం, ఆదాయం తగ్గిపోవడం వల్ల మధ్యతరగతి ప్రజలు క్రెడిట్ కార్డులపై ఆధారపడుతున్నారు. క్రెడిట్ కార్డుల వడ్డీ రేట్లు 24-36% ఉండటంతో అవి చెల్లించలేక అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఆదాయం అంతకంతకూ ఖర్చులకు సరిపోవడం కష్టంగా మారుతోంది. దీనివల్ల పొదుపు చేసుకునే సామర్థ్యం తగ్గిపోతోంది.2010-11లో గరిష్ట స్థాయిలో 35% పొదుపు ఉండగా, ఇప్పుడు ఇది 20% కంటే తక్కువకు పడిపోయింది. బ్యాంక్ ఫిక్స్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గిపోయాయి.స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడం చాలా మందికి ప్రమాదకరంగా అనిపిస్తోంది.అందువల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువ పొదుపు చేయలేకపోతున్నారు. ఇక ధనికుల విషయానికి వస్తే ధనికులు అధిక లాభాలను సంపాదించే వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టడంతో, వారి సంపద వేగంగా పెరుగుతోంది.స్టాక్ మార్కెట్, బిట్కాయిన్, రియల్ ఎస్టేట్ వంటి ఖరీదైన పెట్టుబడుల్లో ధనికులు ఎక్కువగా పెట్టుబడి పెడుతున్నారు. కంపెనీలకు కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించడంతో, వారి లాభాలు పెరిగాయి.

మధ్యతరగతి ప్రజలు ద్రవ్యోల్బణం, పెరిగిన పన్నులు, తక్కువ వేతన పెరుగుదల, అధిక రుణ భారం, పొదుపు తగ్గిపోవడం వంటి కారణాల వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.పెరుగుతున్న ఖర్చులను సమతుల్యం చేసుకోవడానికి అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడం, పొదుపును పెంచుకోవడం, వ్యయాలను తగ్గించడం అనివార్యం. ప్రభుత్వ విధానాలు మధ్యతరగతి ప్రజలకు మరింత అనుకూలంగా మారాల్సిన అవసరం ఉంది.ఈ పరిస్థితులు మారకపోతే, మధ్యతరగతి ప్రజలు మరింత ఆర్థిక ఒత్తిడికి గురికావచ్చు!

# ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు జరిగేనా!

**కనుమ ఎల్లారెడ్డి**
**93915 23027**

- ఇంత వరకు శాశ్వత సభ్య దేశంగా 6 వ దేశం ఏదీ చేరలేదెందుకు
- భారత్ చేరికకు అడుగడుగునా చైనా, పాక్ అడ్డంకులు
- తన ప్రాభవం కోల్పోతాననే భయ పడుతున్న చైనా
- ఆసియాలో నాదే పెత్త నం సాగాలి అనే ఆశ ఆదేశానిది
- దాయాది దేశంగా భారత్ ఎదుగదలను సహించలేని పాక్




1945 అక్టోబర్ 24 న ఏర్పడిన ఐక్యరాజ్య సమితి లో, సమితి ఏర్పడిన నాటి నుంచి కేవలం ఐదు దేశాలు మాత్రమే శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నాయి. దాదాపు సమితి ఏర్పడి 80 సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు శాశ్వత సభ్య దేశంగా 6 వ దేశం ఏదీ చేరక పోవడం శోచనీయం. ఐక్యరాజ్య సమితిలో కనీసం 10 దేశాలకయినా శాశ్వత సభ్యత్వం ఉండాలి. అగ్ర రాజ్యం ఈ విషయంలో చొరవ చూపాలి. ఐక్యరాజ్య సమితి మొత్తం అమెరికా చుట్టే తిరుగుతూ ఉంటుంది. అమెరికా తలచు కుంటే 6 వ, 7 వ దేశాలుగా భారత్ మరియు దక్షిణాఫ్రికా సిద్ధంగా ఉన్నాయి.మిగతా దేశాల మాటేమో కాని భారత్ చేరిక పై ప్రయత్నాలు జరుగుతున్న, తెరపై పేరు వచ్చినా కొన్ని రాజకీయాలు పొడచూపడం, ముఖ్యంగా చైనా, పాక్ అడ్డు పడటం తెలిసిందే. చైనా తన ప్రాభవం కోల్పోతాననే భయం తో ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగున ఉన్న పాక్ కు భారత్ కు శాశ్వత సభ్యత్వ విషయం సహింప లేదు. ఆది భారత్ చేరకుండా రాజకీయం చేస్తుంది. ఆసియాలో నాదే పెత్త నం సాగాలి అనే ఆశ చైనా కు ఉంది. భారత్ చేరితే తన వాణి బొంగురు పోతుందని దాని భయం. రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ భారత్ ను ఆహ్వానిస్తాయి. రష్యా మాత్రం భారత్ చేరిక కు ఎప్పటికి మద్దతు ఉండనే ఉంటుంది. ఎన్నో సార్లు భారత్ భద్రతా మండలిలో చేరాలి అని ఊట0కించింది. భారత్ చేరిక గతంలో ట్రంప్ అధికారం లో ఉన్నపుడే జరగాల్సింది. ట్రంప్ ఇప్పుడు మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు కనుక 6 వ దేశంగా భారత్ చేరాలి అనే ప్రకటన చేయాలి. ఇప్పటికే ఎన్నో సంస్కరణలు చేస్తున్న ట్రంప్ భద్రతా మండలిని కూడా ప్రక్షాళన చేయాలి. ట్రంప్ మాట అన్ని దేశాలు శిరసా వహిస్తాయి. చైనా కొంచెం తాటాకు శబ్దాలు చేసినా అది ట్రంప్ ముందు పారదు.

ఉక్రైన్ కు, హమాస్ కు కాల్పుల విరమణ ఆగాలి. శాంతి కొసం మనం ప్రయత్నం చేయాలి అని ట్రంప్ ఉద్దేశంగా ఉంది. ఆ దిశలో ప్రయత్నాలు చేసినా, హమాస్ పెడ చెవిన పెడుతోంది. ఉక్రైన్ పూర్తిగా అమెరికా అదుపు, ఆజ్ఞలో ఉంది. ట్రంప్ మాట వినక పోతే ఇక హమాస్ కొన్ని చిక్కులు ఎదురుకొక తప్పదు. ఆది తెలిసే ఉక్రైన్ అధ్యక్షుడు జెలెన్ స్కి అమెరికా చెప్పినట్లు నడుచుకునే స్థాయి కి వచ్చాడు. ఇక్కడ రష్యా కూడా ట్రంప్ చెప్పినట్లు కాల్పుల విరమణ ఆపాలి.రెండు దేశాలు కూడా విశ్వం లోనే పెద్దవిగా ఉన్నాయి. మరియు భద్రతా మండలిలో శాశ్వ త సభ్య దేశాలు. ట్రంప్ రష్యా వైపే మొగ్గు చూపుతున్నారు. చిన్న దేశమైన ఉక్రైన్ అభివృద్ధి చెందాలన్నా, మౌలిక వసతులు సమకుర్చుకోవాలన్న , అమెరికా అండ ఎప్పటికి ఉండాలన్నా అమెరికా చెప్పినట్లు నడచుకోవాలి. అదే ఉక్రైన్ దేశానికి ఉత్తమం. దేశాలు ఏకమైన అమెరికాను ఏమి చేయలేవు. ఊరికే మాటలు దాడి తప్పితే ఏమి, ఏదీ ఏ దేశానికి చేత కాదు. అమెరికా చెప్పి చూస్తుంది. మాట వినక పోతే ఇక ఆ దేశానికి చుక్కలే. సుంకలా విషయం ఆయా దేశాల వాణిజ్య సంబంధం. దేశ రక్షణ విషయంలో మాత్రం అమెరికా తన మార్క్ చూపిస్తుంది. కనుక భద్రతా మండలిలో ఇక దేశాలు రాజకీయాలు ప్రక్కన పెట్టాలి.

అమెరికా చొరవ తీసుకుంటేనే భారత్ కు మార్గం సుగమం కావొచ్చు. ట్రంప్, మోదీ ఇద్దరూ స్నేహితులు కనుక భారత్ చేరికకు ఏ దేశం అడ్డు చెప్పే సాహసం చేయదు. ఒక వేళ ఏ దేశమైనా అడ్డు చెబితే అమెరికా సహించదు. భద్రతా మండలిని సంస్కరించడం ట్రంప్ తోనే సాధ్యం. అన్ని హంగులు భారత్ కు ఉన్నా భద్రతా మండలి లో రాజ్యాల అనైక్యత తో చర్చకు వచ్చి మరుగున పడింది. ట్రంప్ రావడంతో 6 వ దేశం భారత్ చేరికకు ఏ డోకా ఉండదు. ట్రంప్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయే లోపు భారత్ ను భద్రతా మండలిలో 6 వ దేశంగా చేరుస్తాడని నమ్ముదాం, రాబోయే కొద్ది నెలల లో కాని రెండు, మూడు సంవత్సరాల లో కాని భారత్ ఖచ్చితంగా భద్రతా మండలిలో శాశ్వ త సభ్య దేశంగా చేరుతుందని ఆశిద్దాం.

# టిటిడి వద్దు వైటిది ముద్దు



తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కు వెళ్లి అనేక ఇబ్బందులను ఎదుర్కోనేకంటే తెలంగాణ రాష్ట్రంలోని యాదగిరి గుట్ట దేవస్థానం (వైటిడి) లో దేవుని దర్శించుకోవడం మేలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సమంజసం గానే ఉన్నది.తిరుమలకు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లిన భక్తులకు అక్కడి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడం, భక్తులతో దురుసుగా ప్రవర్తించడం, ఏమి అడిగినా నిర్లక్ష్యంతో సమాధానం చెప్పడం చేస్తున్నారు.కలియుగ దైవం ఆపద మొక్కల వాడు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులను కంపార్ట్ మెంట్ లలో వేసి గంటల తరబడి నిరిక్షించేటట్లు చేస్తున్నారు.ముఖ్యంగా శనివారం నాడు సెలవు దినాలలో 24 గంటలకు పైగా కంపార్ట్ మెంట్ లలో సంధిస్తున్నారు.తీరా శ్రీ వేంకటేశ్వర స్వామి ని తనివితీరా చూడకుండానే ఇద్దరు, ముగ్గురు బలవంతంగా తోసేస్తున్నారు.అన్యమతస్తులను పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో సిబ్బంది గా నియమించడం వలన ఒక వర్గం సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలియక దూర దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నరకం చూపిస్తున్నారు.

అక్కడ దుకాణాల యజమానులు ఎక్కువ మొత్తంలో వస్తువులను విక్రయిస్తు దోపిడీ చేస్తున్నారు.మన పొరుగు రాష్ట్రమైన, తెలుగు రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ లో గల తిరుమల తిరుపతి దేవస్థానం లో తమిళనాడు చెందిన తమిళ సోదరుల ప్రభావమే ఎక్కువగా ఉంటుంది.భాష ప్రతిపాదికన ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ ఏర్పడి డెభై సంవత్సరాలు కావొస్తున్న ఇంకా తమిళ సోదరుల పెత్తనం, తమిళ సోదరుల పెత్తనం నడుస్తుంది.

తెలంగాణ రాష్ట్రం లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, స్వర్ణగిరి లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం
శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఇంకా అనేక దేవుళ్ళ,దేవతల విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు.భద్రాది శ్రీ సీతారాముల దేవాలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర శివాలయం,బద్ది పోచమ్మ, చెరువు గట్టు, బిర్లా మందిరం,సంఘీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, కోటి లింగాలు, ధర్మపురి,బాసర సరస్వతి అమ్మవారు, వర్గల్ సరస్వతి దేవాలయం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కీసరగుట్ట, జోగులాంబ శక్తిపీఠం,తుప్రాన్ నరసింహ స్వామి దేవాలయం, మహబూబ్ నగర్ జిల్లాలోని మన్నెంకొండ వేంకటేశ్వర స్వామి దేవాలయం, కాశి బుగ్గ శివాలయం,సలేశ్వరం ఇంకా అనేక శివాలయంలు, సాయిబాబా దేవాలయాలు ఇంకా అనేక దేవాలయాలు ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి.భక్తులు మన దేశ తో పార్లమెంటు సభ్యులు ( లోక్ సభ,రాజ్యసభ )

తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కు సిఫారసు ఉత్తరాలు (రికమండేషన్ లేటర్) రాసి ఇస్తే అవి నడవవని నిర్మొహమాటంగా తిరస్కరిస్తున్నారు.300 రూపాయల దర్శనం కానీ, ఇంకా ఏదైనా స్పెషల్ దర్శనం కానీ,సేవల టిక్కెట్లు కానీ 10 వేలఫ రూపాయలు పెట్టి శ్రీవాణి దర్శనం కాని చేసుకుందామనుకుంటే ఇక్కడ ఏ టిక్కెట్లు దొరకవు అన్ని ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయని అంటున్నారు. 300 రూపాయల టిక్కెట్లు రెండు, మూడు నెలల ముందు రిలీజ్ చేస్తున్నారు.కంప్యూటర్, ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువతీ, యువకులు ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటున్నారు. కంప్యూటర్, ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం లేని వృద్దులు, నిరక్షరాస్యులు, గ్రామాలలో నివసించే భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానము టికెట్ల కోసం అష్ట కష్టాలు పడుతున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానం అనగానే "లడ్డూ "కు చాలా ప్రసిద్ధి.తిరుమల తిరుపతి కి వెళ్ళిన తరువాత దేవుని దర్శనం కాకపోయినా " లడ్డూ" కొందామనుకుఃటే దర్శనం కానిది " లడ్డూ 'విక్రయించే ప్రసక్తే లేదని ఖరాఖండిగా చెప్తూ" లడ్డూ, అమ్మడం లేదు.తిరుమల తిరుపతి ఏడుకొండలు నడిచి ఎక్కిన భక్తులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేవారు.ఇప్పుడు నడిచి వచ్చిన భక్తులకు ఉచిత దర్శనం చేసుకోవాలి అని ఉచితంగానే సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల భక్తులు తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి, భద్రాద్రి, సిరిసిల్ల, జోగులాంబ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దేవాలయాల దేవుళ్ళను దర్శించుకొని మానసిక ప్రశాంతత పొందాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులకు ప్రజలు కోరుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రజల మనోభావాలను దెబ్బ తీయడం గాని ఆత్మ గౌరవం దెబ్బ తీయడం గాని చేశారనడంలో అర్థం లేదు.తెలంగాణ ప్రజలు తిరుమల తిరుపతి దేవస్థానం కు వెళ్లి ఇబ్బందులను ఎదుర్కొనకుండా తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలు దర్శించుకోవాలని చెప్పడం సంతోషించదగిన, అభినందనీయమైన విషయం

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., 9290826988**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
editpage@suryaa.com
features@suryaa.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పరివర్తన్ వాటర్ వండర్స్




ముంబై :హెచ్డిఎఫ్సి బ్యాంక్, దాని సిఎస్ఆర్ చొరవ పరివర్తన్ ద్వారా, చవాటర్ వండర్స్ అనే డిజిటల్ ప్రచారంతో ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంది, నీటి సంరక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు నీటి సంరక్షణ కోసం వినూత్న చర్యలను జరుపుకుంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి మరియు కీలక వనరులను రక్షించడానికి ప్రపంచ మరియు దేశీయ ప్రయత్నాలకు అనుగుణంగా, వాటర్ షెడ్ అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ మరియు సమర్థవంతమైన నీటిపారుదల వ్యవస్థల వంటి కార్యక్రమాల ద్వారా నీటి సంరక్షణను మెరుగుపరచడానికి బ్యాంక్ కట్టుబడి ఉంది. భారతదేశం అంతటా లడఖ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ & తమిళనాడు,ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,బీహార్, ఒడిశా,జార?ండ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, సిక్కిం వంటి ప్రాంతాలలో 14,360 నీటి సంరక్షణలో భాగంగా పరివర్తన్ తన శీతోష్ణస్థితి మరియు నీటి సంరక్షణ నిర్మాణాలను నిర్మించింది. చెక్ డ్యామ్‌లు, గేబియన్ నిర్మాణాలు, మెరుగైన నీటిపారుదల మౌలిక సదుపాయాలు మరియు మట్టి మరియు వర్షపు నీటి సంరక్షణ ద్వారా నీటి లభ్యత మెరుగుపడుతుంది. వ్యవసాయ ఉత్పాదకత మరియు జీవనోపాధిని మెరుగుపరచడంతోపాటు, ఈ ప్రయత్నాలు మహిళలను శక్తివంతం చేస్తాయి మరియు సమాజ శ్రేయస్సును బలోపేతం చేస్తాయి.

## సామ్‌సంగ్ సరికొత్త ఏఐ-ఆధారిత గెలాక్సీ బుక్5 సిరీస్



గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, నేడు గెలాక్సీ బుక్5 సిరీస్ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నట్లు ప్రకటించింది. అత్యాధునిక పనితీరు మరియు లీనమయ్యే ఏఐ లక్షణాలతో, గెలాక్సీ బుక్5 సిరీస్ తదుపరి స్థాయి ఉత్పాదకత, సృజనాత్మకత మరియు వినోదం కోసం రూపొందించబడింది. ఏఐ – ఆధారిత కంప్యూటింగ్‌ను గతంలో కంటే మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, ఇంటెల్ కోర్ అల్ట్రాతో గెలాక్సీ బుక్5 సిరీస్ ఇప్పుడు రూ. 114900 నుండి ప్రారంభమవుతుంది, ఇది మునుపటి గెలాక్సీ బుక్4 సిరీస్ మోడల్‌ల కంటే రూ. 15000 తక్కువ. గెలాక్సీ బుక్5 సిరీస్ ను కొనుగోలు చేసే కస్టమర్‌లు రూ. 10000 వరకు బ్యాంక్ క్యాష్ బ్యాక్ మరియు గెలాక్సీ బడ్స్ 3 ప్రోను కేవలం రూ. 7999 (రూ. 19999 అసలు ధరతో పోలిస్తే) పొందవచ్చు. ఈ పరికరాలు 24 నెలల వరకు ఎటువంటి ఖర్చు లేని ఈఎంఐ ఎంపికతో కూడా అందుబాటులో ఉన్నాయి. అదనంగా, విద్యార్థులు ప్రత్యేకమైన 10% తగ్గింపును పొందవచ్చు, దీని వలన గెలాక్సీ బుక్5 సిరీస్ యువ నిపుణులు మరియు అభ్యాసకులకు ఆదర్శవంతమైన ఎంపిక అవుతుంది. "సామ్ సంగ్ వద్ద, మేము ఆవిష్కరణల సరిహద్దులను అధిగమించడానికి, పరికరాల్లో అత్యాధునిక ఏఐ అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము. కొత్త గెలాక్సీ బుక్5 సిరీస్ ఏఐ –ఆధారిత కంప్యూటింగ్ను మరింత సహజమైనదిగా, తెలివైనదిగా మారుస్తూ, అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా దృక్పథానికి నిదర్శనం. ఏఐ –ఆధారిత ఫీచర్లు, సౌకర్యవంతమైన గెలాక్సీ పర్యావరణ వ్యవస్థ కనెక్టివిటీ, మైక్రోసాఫ్ట్ యొక్క కో పైలట్ + పిసి అనుభవం యొక్క శక్తితో, ఈ ల్యాప్టాప్లు మీరు ప్రొఫెషనల్ అయినా, విద్యార్థి అయినా లేదా సృష్టికర్త అయినా ఉత్పాదకత, సృజనాత్మకత మరియు వినోదాన్ని పునర్నిర్వచిస్తాయి "అని సామ్సంగ్ ఇండియా ఎంఎక్స్ వ్యాపారం వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య బబ్బర్ అన్నారు.

## అనంత్ నేషనల్ యూనివర్శిటీలో ప్లేస్‌మెంట్ సీజన్

ANANT NATIONAL UNIVERSITY
॥ प्रज्वालितो ज्ञानमयः प्रदीपः ॥
India's First DesignX University

అనంత్ నేషనల్ యూనివర్శిటీలో 2025 తరగతి విద్యార్థుల కోసం ప్లేస్‌మెంట్ సైకిల్ ప్రారంభ దశలో విభిన్న రంగాలకు చెందిన 55 కంటే ఎక్కువ ప్రసిద్ధ కంపెనీలు పాల్గొన్నాయి. పాల్గొనే కంపెనీల జాబితా రిటర్నింగ్ మరియు కొత్త రిక్రూటర్‌ల యొక్క ప్రోత్సాహకరమైన మిశ్రమం, ఇది అనంత్ యొక్క బలమైన పరిశ్రమ కనెక్షన్లను ప్రతిబింబిస్తుంది మరియు డిజైన్ మరియు ఆర్కిటెక్చర్‌లో పెరుగుతున్న ఖ్యాతిని ప్రతిబింబిస్తుంది.విద్యార్థులను విజయవంతమైన కెరీర్‌ల వైపు నడిపించడంలో అనంత్కు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. అనంత్ కెరీర్ సర్వీసెస్ ఆఫీస్ విద్యార్థులు వారి కెరీర్ లక్ష్యాలకు అనుగుణంగా కావాల్సిన అవకాశాలను పొందేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కెరీర్ సర్వీసెస్ ఆఫీస్ కెరీర్ కౌన్సెలింగ్, స్కిల్–బిల్డింగ్ వర్క్‌షాప్‌లు, ఇండస్ట్రియల్ సందర్శనల ద్వారా 100% ప్లేస్‌మెంట్ సహాయాన్ని అందిస్తుంది మరియు నిపుణులైన పరిశ్రమ నిపుణులచే మెంటర్ షిప్ ద్వారా విద్యార్థులు ఎంప్లాయర్‌లు కోరుకునే నైపుణ్యాలను కలిగి ఉన్నారని నిర్ధారించడానికి. ఇది విశ్వవిద్యాలయం యొక్క ప్లేస్‌మెంట్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ అనంత్ పూర్వ విద్యార్థులను నియమించే సంస్థలతో బలమైన సంబంధాలను కూడా పెంపొందిస్తుంది.

## కమల్ వాచ్ కంపెనీ 140వ వార్షికోత్సవ ఎగ్జిబిషన్




బ్రాండ్ యొక్క మహోన్నతమైన 140 సంవత్సరాల చరిత్రలో ప్రత్యేకంగా సేకరించిన అత్యంత ముఖ్యమైన టైమ్‌పీస్ల ప్రదర్శనగా నిలువనున్న బ్రెయిట్లింగ్ హెరిటేజ్ ఎగ్జిబిషన్. ఈ ప్రదర్శనను నాలుగు ఖండాలలో 55 ప్రాంతాలలో నిర్వహించనున్నారు. ఇప్పుడు హైదరాబాద్కు చేరుకుంది. 1884లో కార్యక లాపాలు ప్రారంభించిన బ్రెయిట్లింగ్, 140 సంవత్సరాలుగా వాచ్ తయారీ ఆవిష్కరణలలో ముందంజలో ఉంది. ఆధునిక క్రోనోగ్రాఫ్, వృత్తాకార స్లయిడ్ నియమంతో తీర్చిదిద్దిన మొదటి పైలట్ వాచ్ సహా ఎన్నో ఆవిష్కరణలను చేసిన బ్రెయిట్లింగ్, 100% సిఓసిఎస్ సర్టిఫికేట్ పొందిన మొదటి సంస్థగా కూడా గుర్తింపు పొందింది.బ్రెయిట్లింగ్ తన వార్షికోత్సవంను "140 సంవత్సరాల ప్రథమాలు" అనే ట్యాగ్లైన్తో వేడుక జరుపుకుంటోంది. దీనిలో భాగంగా తమ కొత్త ప్రదర్శనలో ఈ విప్లవాత్మక వాచ్ లను చూసే అవకాశం కల్పిస్తుంది. "మా వారసత్వాన్ని గౌరవించడానికి మరియు మా పురోగతులను వేడుక జరుపుకోవడానికి మేము టైమ్ క్యాప్సూల్ను ప్రారంభించాము" అని బ్రెయిట్లింగ్ సీఈఓ జార్జెస్ కెర్న్ అన్నారు. . వాచ్ సేకరణ దారులు, వాచ్ ప్రియులకు బ్రెయిట్లింగ్ యొక్క అత్యంత ప్రసిద్ధ టైమ్‌పీస్లను అన్వేషించడానికి అవకాశాన్ని అందిస్తున్నాము" అని కమల్ వాచ్ కంపెనీ డైరెక్టర్ నీరజ్ తోట్ల అన్నారు.

## ఎఎంసి వేదార్థను పరిచయం చేసిన బంధన్

VEDARTHA
BY BANDHAN AMC

హైదరాబాద్, మార్చి 2025: భారతీయ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ మెంట్ పరిశ్రమలో ప్రముఖ పేరుగా ఉన్న బంధన్ ఏఎంసి, దాని కొత్త ప్రత్యామ్నాయ పెట్టుబడి వేదిక, వేదార్థను ప్రకటించింది. కొత్త ప్లాట్ ఫారమ్ బంధన్ ఏఎంసి ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్స్ అలాగే పోర్ట్‌ఫోలియో మేనేజ్ మెంట్ సర్వీసెస్క్రిం ద జాబితా చేయబడిన ఈక్విటీలు మరియు స్థిర–ఆదాయ పరిష్కారాలను ఉపయోగించి ఉత్పత్తులను అందించడానికి ప్రయత్నిస్తుంది. వేదార్థ కింద అందించే ఈక్విటీ–ఫోకస్డ్ ఉత్పత్తులను మృణాల్ సింగ్, హెడ్ – ఆల్టర్నేట్స్ (లిస్టెడ్ ఈక్విటీలు) నేతృత్వంలోని బృందం నిర్వహిస్తుంది, అయితే వేదార్థ కింద అందించే స్థిర ఆదాయ ఉత్పత్తులను భూపేంద్ర మీల్, హెడ్ – పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్క్రిం & ఆల్టర్నేటివ్ – ఫిక్స్డ్ ఇన్ కమ్ నేతృత్వంలోని బృందం నిర్వహిస్తుంది.

వేదార్థ అనేది విభిన్న అవసరాలతో కూడిన సముచిత ప్రేక్షకులను తీర్చాలనే దృక్పథం నుండి పుట్టింది. వేదార్థం దాని సారాంశాన్ని సంస్కృత పదాల నుండి పొందింది – వేద, జ్ఞానం ద్వారా జ్ఞానాన్ని పొందడం మరియు అర్థ, ఉద్దేశపూర్వక సంపద సృష్టి ద్వారా శ్రేయస్సును సూచిస్తుంది నిరూపితమైన నైపుణ్యంతో అంకితమైన మరియు అనుభవజ్ఞులైన పెట్టుబడి బృందం, 15–20 సంవత్సరాల సగటు అనుభవం కలిగిన సీనియర్ మేనేజ్ మెంట్ బృందంతో పాటు, ఇది బంధన్ 25–సంవత్సరాల వారసత్వం ద్వారా మద్దతునిస్తుంది మరియు బంధన్ గ్రూప్, GIC (సింగపూర్) మరియు క్రిస్ క్యాపిటల్‌కు మద్దతు ఇస్తుంది. అని బంధన్ ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్ అన్నారు.

# అహ్మదాబాద్ టైగర్ రిజర్వ్‌లో వర్చుసా ఫౌండేషన్ 10 సౌరశక్తి - బోరు బావులు




**వన్యప్రాణులకు నీటి సమృద్ధి, చెంచు గిరిజన సమాజానికి శాంతిని అందజేయడంతో కరువు, సంఘర్షణలను తగ్గించే సౌరశక్తి పరిష్కార్యాలు**

మార్చి 19, 2025: వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ సుస్థిరతను పెంపొందించే దిశగా, వర్చుసా కార్పొరే షన్ యొక్క దాతృత్వ విభాగమైన వర్చుసా ఫౌండేషన్, తెలంగాణలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 10 సౌరశక్తితో నడిచే బోరు బావులను విజయ వంతంగాఏర్పాటు చేసింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, నాగర్కర్నూల్ మరియు నల్గొండ జిల్లాల్లో 2,611 చ.కి.మీ.విస్తీర్ణంలో, ప్రత్యేక మైన వృక్షజాలం మరియు జంతుజాలానికి ఆశ్రయంగా నిలుస్తోంది. మన్నానూర్, అమ్రాబాద్, మద్దిమడుగు అటవీ శ్రేణుల్లో ఏర్పాటు చేసిన ఈ సౌరశక్తితో నడిచే బోరు బావులు, వన్యప్రాణులకు స్థిరమైన నీటి వనరులను అందించడమే కాకుండా, స్థానిక చెంచు గిరిజన సముదాయానికి కరువు, నీటి సమస్యలను అధిగ మించేందుకు సహాయపడతాయి. ఈ ప్రాజెక్ట్, వన్యప్రాణి సంరక్షణలో పర్యావరణ సుస్థిరతకు, సమాజ భాగస్వామ్యానికి వర్చుసా ఫౌండేషన్ నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఈ చొరవ పై వ్యాఖ్యానిస్తూ, శ్రీ అమిత్ బజోరియా, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, వర్చుసా ఇలా అన్నారు, "ఈ ప్రాజెక్ట్ జీవవైవిధ్య పరిరక్షణలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఇదిసమాజ సంక్షేమాన్ని మెరుగుపరిచే,స్థానిక జనాభాను సాధికారత కల్పించే, మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్మించే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వర్చుసా వద్ద, నికర–సున్నా భవిష్యత్తును సాధించడంలో సహకార విధానం కీలకమని మేమువిశ్వసిస్తున్నాము. దీర్ఘకాలిక, సానుకూల పర్యావరణ మార్పులను అందించడంలో పునరుత్పాదక శక్తిని వినియోగించడం ద్వారా, మన ప్రకృతి, సమాజం రెండింటికీ మేలు చేయగల మార్గాలను కొనసాగిస్తాము." అని అన్నారు.

# యాప్‌లో ఏస్ ఫీచర్ను ప్రారంభించిన ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్




ముంబై : ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ తన ప్రీమియం మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో ఏస్ ఫీచర్‌ను తీసుకు వచ్చింది, ఇది పెట్టుబడిదారులుకు తగిన సమాచారంతో, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పించే సంబంధిత పరిజ్ఞానము మరియు సాధనాలను అందిస్తుంది. ఈ ఫీచర్ డిజిటల్‌గా 'డూ–ఇట్–యువర్ సెల్ఫ్ 'పెట్టుబడితో ఒక వ్యక్తిని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ యాప్‌లోని ఏస్ ఫీచర్ భారతదేశంలోని 2500 కంటే ఎక్కువ మ్యూచువల్ ఫండ్‌లపై గొప్ప మరియు ఉపయోగకరమైన వివరాలను అందిస్తుంది. పెట్టుబడిదారులు వివిధ ఫండ్ విభాగాలను (ఈక్విటీ, డెట్, టాక్స్–సేవింగ్, హైబ్రిడ్ మరియు ఇండెక్స్ ఫండ్లు వంటివి) బ్రౌజ్ చేయవచ్చు, వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోను నిర్మించడానికి సరైన అవసర – ఆధారిత నిధిని ఎంచుకోవచ్చు. ఐడిఎఫ్ సి ఫస్ట్ కస్టమర్‌లు గతంలో ఆ ఫండ్ పనితీరు (1 సంవత్సరం, 3 సంవత్సరాలు & 5 సంవత్సరాలు), హోల్డింగ్ నమూనాలు (రంగాలు, కంపెనీలు మరియు మార్కెట్‌క్యాప్ వారీగా) మరియు ప్రతి ఫండ్‌పై నిపుణులరేటింగ్లు (మార్నింగ్ స్టార్ రేటింగ్) వంటి వివరణాత్మక సమాచారాన్ని కూడా యాక్సెస్ చేయవచ్చు. ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ ఆశిష్ అంచాలయ మాట్లాడుతూ "పెట్టుబడి పెట్టడం సంతోషంగా అనిపించవచ్చు, కానీ సరైన పెట్టుబడి పెట్టడం ఒక సవాలుగా ఉంటుందని మాకు తెలుసు, ముఖ్యంగా 2,500 కంటే ఎక్కువ మ్యూచువల్ ఫండ్ల నుండి ఎంచుకోవడం మరింత కష్టం. అందుకే ఒకే స్థలంలో సంబంధిత సమాచారాన్ని అందించే సాధనాలు మరియు పరిజ్ఞానంతో మేము ఏస్ ఫీచర్‌ను సృష్టించాము. కేవలం కొన్ని ట్యాప్లతో, మీరు నమ్మకంగా మరియు సులభంగా పెట్టుబడి పెట్టాలనుకుంటున్న నిధులను ఎంచుకోవచ్చు" అని అన్నారు.

# అమెజాన్‌లో ఎలక్ట్రానిక్స్ ప్రీమియర్ లీగ్

amazon

బెంగుళూరు : అమెజాన్.ఇన్ తన మొట్టమొదటి ఎలక్ట్రానిక్స్ ప్రీమియర్ లీగ్ని ప్రకటించడానికి సిద్ధంగా ఉంది, ఇది స్మార్ట్ ఫోన్‌లు, పెద్ద ఉపకరణాలు, వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మరియు టెలివిజన్‌ల యొక్క విస్తృత ఎంపికలో అగ్ర బ్రాండ్‌లపై సాటిలేని డీల్స్ మరియు ఆఫర్‌లను కలిగి ఉంది! గాడ్జెట్ ఔత్సాహికులు అత్యాధునిక స్మార్ట్ ఫోన్‌లు మరియు శక్తివంతమైన ల్యాప్ టాప్‌ల నుండి ప్రీమియం స్మార్ట్‌వాచ్‌లు, హెడ్‌ఫోన్‌లు, టెలివిజన్‌లు మరియు మరిన్నింటిని అన్వేషించవచ్చు. అదనంగా, వినియోగదారులు నో కాస్ట్ EMI, ఇన్ స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్‌లు, ఎక్స్ ఛేంజ్ బోనస్‌లు మరియు మరిన్నింటితో సహా సరసమైన ఎంపికలతో ఈ నెలలో తమ టెక్ గేమ్‌ను అప్‌గ్రేడ్ చేయవచ్చు. మీరు టెక్ ఔత్సాహికులైనా లేదా పరిపూర్ణమైన అప్ గ్రేడ్ కోసం చూస్తున్నా, Samsung, JBL, Haier, Boat, Lenovo, OnePlus, iQOO, GoPro, LG, Sony మరియు మరెన్నో బ్రాండ్‌ల నుండి మీకు ఇష్టమైన గాడ్జెట్‌లను పొందేందుకు ఇప్పుడు సమయం ఆసన్నమైంది. ఈ అవకాశాన్ని కోల్పోకండి, 26 మార్చి 2025 వరకు ప్రత్యక్ష ప్రసారం చేయండి

అమెజాన్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ జెబా ఖాన్ మాట్లాడుతూ: "అభివృద్ధి చెందిన వీక్షణ అనుభవం కోసం ఔత్సాహికులు తమ టెక్ సెటప్‌ను అప్ డేట్ చేయడానికి గొప్ప సమయం. ఈ క్రికెట్ ఫీవర్‌ను పురస్కరించుకుని, అమెజాన్ ఇండియాలో ఎలక్ట్రానిక్స్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించేందుకు మేము సంతోషిస్తున్నాము టాప్లు, టాబ్లెట్‌లు, హెడ్‌ఫోన్‌లు, సౌండ్ బార్లు, కెమెరాలు, గాలి కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు & మరిన్నింటిని అందించడం ద్వారా కస్టమర్ లకు అత్యుత్తమ బ్రాండ్‌లు, తాజా టెక్నాలజీకి ప్రాప్యత మరియు ఐసిఐసిఐ మరియు యాక్సిస్ బ్యాంక్ కార్డ్ ల నుండి అదనపు పొదుపుల ద్వారా కస్టమర్ లు తమ టెక్ సెటప్‌ను సరసమైన ధరలో అప్గ్రేడ్ చేసుకోవచ్చు అని వివరించారు.

# "మిస్సింగ్ మిడిల్" కోసం నివా బుపా 'రైజ్'




భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో మాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అని వ్యవహరించేవారు) 'రైజ్'ను అందుబాటులోకి తీసుకువచ్చింది– ఇది భారత దేశపు "మిస్సింగ్ మిడిల్" కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య బీమా పథకం. విలువ, ఫ్లెక్సిబిలిటీని వశ్యతను అందించే పరిశ్రమలోనిపలు మొదటి లక్షణాలతో, 'రైజ్' ఆరోగ్య బీమాలో స్థోమతను, అందుబాటును పునర్నిర్వచిం చనుంది. రైజ్ అందుబాటులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ డైరెక్టర్– అండర్ రైటింగ్, ప్రొడక్ట్స్ అండ్ క్లెయిమ్స్ డాక్టర్ భబతోష్ మిశ్రా మాట్లాడుతూ, "నివా బుపాలో, మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే వినూత్న పరిష్కారాలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. భారతదేశంలోని మిస్సింగ్ మిడిల్ కోసం బీమా అంతరాన్ని తగ్గించడంలో రైజ్ ఒక ముందడుగు మాత్రమే కాదు, 2047 నాటికి అందరికీ బీమా అనే ఐఆర్డిఏఐ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. ఈ పథకం ఆరోగ్య బీమా సరసమైనది, సరళమైనది మరియు మన పేద జనాభా అవసరాలకు అనుగుణంగా ఉండేలా చేస్తుంది. వ్యక్తులు, కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక భద్రతను పొందేలా చేస్తుంది" అని వివరించారు.

# 'హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్' ప్రచారాన్ని ప్రకటించిన హ్యుందాయ్ మోటర్

HYUNDAI SERVICE
Always around you

గురుగ్రామ్: భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం, స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రదాత అయిన హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ (2025 ఎడిషన్ 'హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్' ప్రచారాన్ని ప్రకటించింది. ఈ ప్రచారం ప్రస్తుత కస్టమర్లు తమ హ్యుందాయ్ వాహనాల సేవ కోసం ఉచిత చెక్–అప్ మరియు డిస్కౌంట్ కూపన్లను పొందే సౌకర్యాన్ని అందిస్తుంది.

ఈ కస్టమర్ కేంద్రీకృత కార్యక్రమం మొత్తం యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచనుంది, మొదటిసారి కొనుగోలు చేసేవారు లేదా తమ ప్రస్తుత వాహనాలను మార్పిడి చేసుకోవడంతో పాటుగా అప్గ్రేడ్ చేయాలనుకునే వారిని కనెక్ట్ కావడం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక రోజు పాటు దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ కస్టమర్ ఔట్రీచ్ కార్యక్రమం మార్చి 23, 2025, ఆదివారం నాడు జరగనుంది.

ఈ ప్రత్యేకమైన కస్టమర్ సెంట్రిక్ కార్యక్రమంపై హోల్–టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ వద్ద, ప్రతి మైలు, ప్రతి మలుపులో మా కస్టమర్లకు అండగా ఉండటానికి మేము కట్టుబడి ఉన్నాము. 'హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్' ప్రచారం అత్యాధునిక స్మార్ట్ మొబిలిటీ పరిష్కారాలు, సమగ్ర యాజమాన్య అనుభవాన్ని అందిస్తూనే, విశ్వసనీయత, కస్టమర్–ఫస్ట్ విధానం పట్ల మా అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుంది.

మార్చి 23, 2025 ఆదివారం జరగనున్న ఈ శిబిరం యొక్క 2025 ఎడిషన్, మా కస్టమర్లకు ప్రత్యేకమైన అనుభవాలను సృష్టించడానికి మా నిరంతర ప్రయత్నాన్ని పునరుద్ఘాటిస్తుంది. సంవత్సరాలుగా, 'హ్యుందాయ్ ఆల్వేస్ అరౌండ్' ప్రచారం ఆటోమోటివ్ పరిశ్రమలో ఎక్కువ మంది కోరుకునే కార్యక్రమంగా ఉద్భవించింది, మా కస్టమర్లు, సంభావ్య వినియోగదారులకు హ్యుందాయ్ యొక్క సాటిలేని అమ్మకాలు, సర్వీస్ మరియు ప్రీ–ఓన్డ్ కార్ సేల్స్ ఆఫర్లను ఒకే చోట, వారున్న ప్రాంతాలకు దగ్గరగా పొందే అవకాశాన్ని కల్పిస్తుంది" అని అన్నారు

# యువ గేమర్లకు గోల్డెన్ చాన్స్




హైదరాబాద్, : యువ గేమర్లకు ఇది గోల్డెన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై–పర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్‌పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు.

ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్ ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఐక్యూలో యువ గేమింగ్ అభిమానులను ఈస్పోర్ట్ ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ.. గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్ ప్లే, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు.

ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. భారతదేశ గేమింగ్ కమ్యూనిటీ శక్తిని నమ్ముతున్నామన్నారు.మా గత సీజీఓకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు.మా కమ్యూనిటీ నుంచి అనేక అభ్యర్థనలు వచ్చిన తర్వాత దీన్ని తిరిగి ప్రారంభించాల్సిందేనని నిశ్చయించామన్నారు.

పరిశ్రమలో ప్రవేశించేలా చేయడానికి, భారతదేశంలో మొబైల్ గేమింగ్ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సీజీఓ ప్రోగ్రామ్ ద్వారా తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే అవకాశాలు అందిస్తూ, మా గేమింగ్ విజన్‌లో భాగస్వామ్యం కల్పిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో గేమింగ్ వేగంగా విస్తరిస్తుందన్నారు. ఐక్యూ సీజీఓ 2.0తో గేమింగ్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

## ఎంజి మోటార్ ఈవీ అమ్మకాలలో సగం దక్షిణాదినే




2024లో తమ ఈవీలలో దాదాపు సగం యూనిట్లను దక్షిణ భారతదేశం మార్కెట్ కొనుగోలు చేసిందని దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ కారు తయారీదారు జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, ప్రకటించింది. వాహన తెలియచేసిన వివరాల ప్రకారం, భారతదేశం అంతటా మొత్తం 22,646 యూనిట్లను కంపెనీ విక్రయించగా వాటిలో 10,698 యూనిట్లు దక్షిణ భారతదేశంలో మాత్రమే విక్రయించబడ్డాయి. ఎంజి మోటార్ ఇండియా వారి ఈవీని అత్యధికంగా కొనుగోలు చేసిన రాష్ట్రాలలో కర్ణాటక ప్రథమ స్థానంలో ఉండగా ఈ సమయంలో తదుపరి స్థానాలలో తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటి ప్రభావితపరిచే అమ్మకాల సంఖ్యలు, ఈ రాష్ట్రాలలో ఎంజి ఈవీలపై కస్టమర్లకు పెరుగుతున్న నమ్మకాన్ని మరియు శక్తివంతమైన మార్కెట్ ఉనికిని సూచిస్తున్నాయి. ఎంజి మోటార్ ఇండియా వారి ఈవీ పోర్ట్‌ఫోలియో కస్టమర్ల విస్తృత శ్రేణి అవసరాలను తీర్చడాన్ని కొనసాగిస్తోంది. ఉంది.

## కళా ఉత్సవ్ 2025 ముగింపు ఉత్సవం




భారతదేశంలో కళాత్మక వ్యక్తీకరణను పునర్నిర్వచించటానికి ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక ప్రదర్శన అయిన కళా ఉత్సవ్ 2025ను కెఎల్‌హెచ్ నిర్వహించింది మార్చి 21 మరియు 22 తేదీలలో కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లో జరిగిన జాతీయ స్థాయి ఉత్సవం, తెలంగాణ ప్రభుత్వ భాష & సంస్కృతి శాఖ మద్దతుతో కెఎల్ హెచ్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ నిర్వహించాయి. ఇది దేశ సాంస్కృతిక క్యాలెండర్‌లో ఒక మైలురాయిగా మారనుంది. వేలాది మంది విద్యార్థులు, కళాకారులు మరియు ప్రదర్శకులను ఒకచోట చేర్చే కళా ఉత్సవం కేవలం ఒక పండుగ కంటే ఎక్కువ – ఇది భారతదేశ కళాత్మక వారసత్వాన్ని పునరుద్ధరించడానికి , వేడుక జరుపుకోవడానికి ఒక ఉద్యమం. ఈ కార్యక్రమం ఈరోజు స్ఫూర్తిదాయకమైన రీతిలో ముగిసింది. భారతదేశంలో కనుమరుగవుతున్న కళారూపాలపై ఆసక్తిని తిరిగి రేకెత్తించడం, యువ ప్రతిభకు ఒక డైనమిక్ వేదికను సృష్టించడం అనే లక్ష్యంతో జరిగిన ఈ కళా ఉత్సవ్ సంగీతం, నృత్యం, దృశ్య కళలు, సాహిత్యం, ఫోటోగ్రఫీ మరియు చలనచిత్ర నిర్మాణం గొప్ప సంగమాన్ని చూస్తుంది. ఈ ఉత్సవంలో బహుళ విభాగాలలో విస్తృత స్థాయి పోటీలు ఉంటాయి. ఈ వేడుకలో పాల్గొనేవారు నృత్య–సంక్రాంతి (నృత్యం), కళా–స్పర్ధ (కళలు), దృశ్యాంతర (చలనచిత్ర నిర్మాణం), ప్రతిబింబ్–యుద్ధం (ఫోటోగ్రఫీ), సంగీత–సమ్రాగ్ (సంగీతం), వాణి–సంఘర్ష (సాహిత్యం) మరియు వాద సంగ్రామ (చర్చ)లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాష & సంస్కృతి శాఖ డైరెక్టర్ శ్రీ మామిడి హరికృష్ణబీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నీటిపారుదల , జలవనరుల కార్యదర్శి నవీన్ కుమార్ (ప్రఖ్యాత నటుడు ప్రణవ్ కౌశిక్, సిద్స్ ఫామ్ వ్యవస్థాపకుడు & సీఈఓ కిషోర్ ఇందుకూరి వంటి ప్రముఖులు కూడా హాజరయ్యారు.

## సంపద సంరక్షణకు ఐసీఐసీఐ ప్రూ గిఫ్ట్ సెలెక్ట్



ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో పెరుగుతున్న ధరలను ఎదుర్కొ నేందుకు, మార్కెట్ ఒడిదుడుకులను అధిగ మించేందుకు, ఆర్థిక లక్ష్యాలను సాధించే దుకు అదనపు ఆదాయ మార్గాల కోసం ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడం కీలకంగా మారింది. ఇందుకోసం, పెట్టుబడికి భద్రత కల్పిస్తూ, సంపద వృద్ధికి తోడ్పడే పెట్టుబడి సాధనాల కోసం అంతా అన్వేషిస్తున్నారు. ఈ అవసరాన్ని తీర్చేందుకే ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఒక విశిష్టమైన దీర్ఘకాలిక పొదుపు ప్రోడక్టు – ఐసీఐసీఐ ప్రూ గిఫ్ట్ సెలెక్ట్‌ను – ఆవిష్కరించింది. సంపదను సంరక్షిస్తూనే కచ్చితమైన ఆదాయాన్ని అందించే విధంగా ఈ ప్రోడక్టు రూపొందించబడింది. "దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను కచ్చితత్వంతో సాధించుకోవడంలో కస్టమర్లకు సహాయం చేయాలనేది మా లక్ష్యం" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రోడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు. ఈ ప్రోడక్టుతో, పన్ను ప్రయోజనాలను పొందేలా మెచ్యూరిటీ అనంతరం పెద్ద మొత్తాన్ని అందుకోవడంతో పాటు కచ్చితమైన ఆదాయం అవసరమయ్యే వ్యవధిని కూడా ఎంచుకునే వెసులుబాటు కస్టమర్లకు ఉంటుంది. వార్షికంగా 5 శాతం కాంపౌండింగ్ తో పెరిగే ఆదాయం ఫీచరు, ద్రవ్యోల్బణాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఉపయోగపడుతుంది. అని అన్నారు.

### మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఏస్ ఫీచర్

ముంబై : ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ తన ప్రీమియం మొబైల్ బ్యాంకింగ్ యాప్లో ఏస్ ఫీచర్ను తీసుకువచ్చింది, ఇది పెట్టుబడిదారులుకు తగిన సమాచారంతో, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పించే సంబంధిత పరిజ్ఞానము మరియు సాధనాలను అందిస్తుంది. ఈ ఫీచర్ డిజిటల్గా 'డూ–ఇట్–యువర్ సెల్ఫ్ 'పెట్టుబడితో ఒక వ్యక్తిని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ యాప్లోని ఏస్ ఫీచర్ భారతదేశంలోని 2500 కంటే ఎక్కువ మ్యూచువల్ ఫండ్లపై గొప్ప మరియు ఉపయోగకరమైన వివరాలను అందిస్తుంది. పెట్టుబడిదారులు వివిధ ఫండ్ విభాగాలను (ఈక్విటీ, డెట్, టాక్స్–సేవింగ్, హైబ్రిడ్ మరియు ఇండెక్స్ ఫండ్లు వంటివి) బ్రౌజ్ చేయవచ్చు , వైవిధ్యభరితమైన పోర్ట్ఫోలియోను నిర్మించడానికి సరైన అవసర–ఆధారిత నిధిని ఎంచుకోవచ్చు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్స్

'ఇ' నిట్ నెం.J1/IT/GHMC/2024-25, తేది: 21-03-2025

**పని పేరు:** GHMC ప్రధాన కార్యాలయానికి (1) నెం. i5 ల్యాప్‌టాప్, (1) నెం. i5 ఆల్ ఇన్ వన్ డెస్క్‌టాప్, (2) నెం.ల i3 డెస్క్‌టాప్‌లు, (3) నెం.ల A4 ప్రింటరు, (3) నెం.ల A4 స్కానర్లు మరియు (1) నెం. కాపీయర్ మెషీన్ సరఫరా మరియు డెలివరీ. **అంచనా వ్యయం: రూ. 6,24,509/- 17.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 24-03-2025 ఉ॥ 11.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 02-04-2025 మ॥ 4.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** అడిషనల్ కమీషనర్ (ఐటి) వారి కార్యాలయం, 3వ అంతస్తు, సిసి కాంప్లెక్స్ బిల్డింగ్, GHMC, లిబర్టీ సర్కిల్, హైదరాబాద్ - 500063. ఫోన్ నెం. 6309999458. ఇ-మెయిల్: deeit-ghmc@gov.in.

సం/- అడిషనల్ కమీషనర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), GHMC

DIPR.RO.No.12037-PP/CL/Advt/1/2024-25 , Dt: 22-03-2025

# శశిథరూర్ సెల్ఫీ కలకలం

- బీజేపీ ఎంపీతో కలిసి జర్నీ
- ఇటీవల సొంత పార్టీ వైఖరికి భిన్నంగా వ్యాఖ్యలు
- నరేంద్ర మోదీ, కేరళ వామపక్ష ప్రభుత్వంపై ప్రశంసలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు, ఆ పార్టీ అధినాయకత్వానికి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం మధ్య తాజాగా ఓ ఫోటో కలకలం సృష్టిస్తోంది. బీజేపీ ఎంపీ జే పాండాతో విమానంలో శశిథరూర్ కలిసి ప్రయాణించారు. ఇద్దరూ కలిసి తీసుకున్న సెల్ఫీ (Selfie)ని సామాజిక మాధ్యమంలో పాండ పోస్ట్ చేశారు. ఎట్టకేలకు ఒకే దిశలో మనం ప్రయాణిస్తున్నట్టు కనిపిస్తోందంటూ నా ఫ్రెండ్, సహ ప్రయాణికుడు చమత్కరించారంటూ పాండ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో సొంత పార్టీ పట్ల అసంతృప్తితో ఉన్న శశిథూరూర్ బీజేపీ వైపు చూస్తున్నారంటూ కొద్దికాలంగా జరుగుతున్న ప్రచారం మరోసారి ఊపందుకుంది.

**థరూర్ స్పందనిదే...**జే పాండేతో సెల్ఫీపై ఊహాగానాలు వెలువడటంతో వెంటనే థరూర్ స్పందించారు. తన సహచర ప్రయాణికుడు భువనేశ్వర్ వరకూ వెళ్తున్నారని, తాను కళింగ లిటరేచర్ ఫెస్టివల్ లో రేపు ఉదయం ప్రసంగించేందుకు వెళ్తున్నానని చెప్పారు. ఇది యాదృచ్ఛికమేకానీ, ఇందులో ఎలాంటి రాజకీయ సందేశాలు లేవన్నారు.

**ఇదే మొదటిసారి కాదు**శశిథరూర్ సెల్ఫీలతో కలకలం సృష్టించడం ఇదే మొదటిసారి కాదు. కేరళ సీఎం, సీపీఎం నేత పినరయి విజయన్తో లిటరరీ ఈవెంట్లో ఆయన ఫోటో దిగడం, దానిని షేర్ చేయడం గతంలో జరిగింది. మరో ఈవెంట్ లో కేరళలోని ఓ ఆలయంలో బీజేపీ ఎపీ, నటుడు సురేష్ గోపీతో ఆయన కనిపించారు. కాగా, శశిథరూర్ ఇటీవల సొంత పార్టీ వైఖరికి భిన్నంగా వ్యాఖ్యలు చేసిన పలు సందర్భాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని ఇటీవల ప్రశంసించారు. మోదీ-ట్రంప్ సమావేశం భారతదేశానికి ప్రయోజనకరంగా ఉంటుందని, చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతిని తీసుకువచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని శశిథరూర్ కొనియాడారు. ఇవన్నీ బీజేపీకి దగ్గరయ్యేందుకు శశిథరూర్ ఇస్తున్న సంకేతాలు కావచ్చనే ప్రచారం జరుగుతోంది.



# జల సంరక్షణతోనే దేశ సుస్థిర అభివృద్ధి

- ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ
- ఈ ఏడాది థీమ్ 'గ్లేసియర్ ప్రిజర్వేషన్' పాటిద్దాం
- ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న తీవ్ర నీటి సంక్షోభం
- నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి అవగాహన కల్పించడం లక్ష్యం
- హిమానీనదాల కీలక పాత్ర వాతావరణ మార్పులపైనా చర్చ జరగాలి

న్యూఢిల్లీ : నీటిని సంరక్షించడం ద్వారనే దేశం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. వుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సంరక్షించడం అంటే సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడమేనని ఇందులో మన దేశం నిబద్ధత వెరెవ్వరూ ఎత్తి చూపలేరని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్‌లో, అతను నీటి సంరక్షణ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ ఒక వీడియోను పంచుకున్నాడు. నీరు నాగరికతలకు జీవనాధారమని, భవిష్యత్ తరాలకు నీటిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

నేడు ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ రోజు మంచినీటి ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది మరియు నీటి వనరుల స్థిరమైన నిర్వహణ కోసం వాదిస్తుంది. ప్రపంచవ్యాప్త నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి అవగాహన కల్పించడం మరియు చర్యలను ప్రేరేపించడం గ్లోబల్ ఈవెంట్ లక్ష్యం. ఈ వేడుక సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్ 6తో దగ్గరి సంబంధం కలిగి ఉంది, ఇది 2030 నాటికి అందరికీ నీరు మరియు పారిశుద్ధ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఉందన్నారు.

ఈ సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం యొక్క థీమ్ 'గ్లేసియర్ ప్రిజర్వేషన్', ఇది ప్రపంచ మంచినీటి సరఫరాలను నిర్వహించడంలో హిమానీనదాల యొక్క కీలక పాత్రను మరియు వాతావరణ మార్పుల నేపథ్యంలో పరిరక్షణ చర్యల యొక్క తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుంది.

ప్రపంచ నీటి దినోత్సవం 1992లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో పర్యావరణం మరియు అభివృద్ధిపై ప్రపంచ సంస్థ సమావేశాన్ని నిర్వహించినప్పుడు ఐక్యరాజ్య సమితిచే స్థాపించబడింది. ఈ సమావేశంలో, అధికారికంగా మార్చి 22వ తేదీని ప్రపంచ నీటి దినోత్సవంగా పేర్కొంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ రోజు యొక్క మొదటి ఆచారం 1993



మార్చి 22న జరిగింది, ఇది వార్షిక ప్రపంచ చొరవకు నాంది పలికింది.

ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం మన గ్రహం మీద నీటి ప్రాముఖ్యతను గుర్తించడం. వేడుకలకు మించి, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన నీటి సంక్షోభాన్ని హైలైట్ చేయడానికి ఇది ఒక వేదికగా పనిచేస్తుంది. ప్రస్తుతం, దాదాపు 2.2 బిలియన్ల మందికి స్వచ్ఛమైన మరియు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేదు.

నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు వరుసలో ఉన్నాయి.

# ట్రంప్ కోసం పుతిన్ ప్రార్థనలు

**గతేడాది ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై హత్యాయత్నం**



మాస్కో: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రష్యాకు అనుకూలంగా ఆయన ప్రకటనలు, నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ తరుణంలో వారి స్నేహం గురించి ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది

గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియాలో ప్రచారంలో ఉండగా 20 ఏళ్ల యువకుడు జరిపిన కాల్పుల్లో.. ట్రంప్ చెవికి స్వల్పంగా గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరి.. వేదికపైనుంచి దించి ఆస్పత్రికి తరలించారు. ఆ ఘటన అప్పట్లో సంచలనమైంది. ఆ విషయం తెలుసుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. ట్రంప్ క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. "పుతిన్ స్థానిక చర్చ్కు వెళ్లి, మత గురువును కలిసి, అధ్యక్షుడి కోసం ప్రార్థించారు. అధ్యక్షుడితో పుతిన్కు స్నేహం ఉంది. స్నేహితుడి కోసం ఆయన ప్రార్థించారు. ఇదే విషయాన్ని నేను ట్రంప్ నకు చెప్పాను. పుతిన్ చర్య ఆయన హృదయాన్ని హత్తుకుంది" అని అమెరికా రాయబారి స్టీవ్ విట్ కోఫ్ ఓ పాడ్‌కాస్ట్‌లో భాగంగా వెల్లడించారు.

గత ఏడాది ట్రంప్‌పై వరుసగా జరిగిన హత్యాయత్న ఘటనలపై గతంలో పుతిన్ స్పందించారు కూడా. "అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్ పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది. పలుమార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా అంచనా ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకొని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా" అని అన్నారు.

# "మన బలం తగ్గే ప్రమాదం"

**డీలిమిటేషన్‌పై స్టాలిన్ హెచ్చరిక**



చెన్నై: "జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే, మన స్వదేశంలోనే మనమే రాజకీయ అధికారాన్ని కోల్పోయినవారిగా మారిపోతాం" అని తమిళనాడు సీఎం స్టాలిన్ తీవ్రంగా హెచ్చరించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు ఇది ఒక చారిత్రక ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశముందని, ఇది నైతికంగా తప్పని ఆయన స్పష్టం చేశారు. మన సమ్మతి లేకుండా చట్టాలు తయారయ్యే పరిస్థితి వస్తుందని,మన అభిప్రాయాల బలం తగ్గిపోతుందని స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు ముందుండడంతో ప్రస్తుతం అక్కడ జనాభా పెరుగుదల తక్కువగా ఉందని,ఇది ఇప్పుడు ప్రతికూలంగా మారుతుందనడం దుర్మార్గమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు. ఉత్తరాదిన జనాభా పెరుగుదల అధికంగా ఉండటంతో వారికే అధిక ప్రాతినిధ్యం లభించడమంటే దక్షిణం అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిందేనన్నారు. విద్య, నిధులు, ఉద్యోగాలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రభావం పడేలా రాజకీయ ప్రాతినిధ్యానికి ముప్పు తలెత్తుతుందని స్టాలిన్ హెచ్చరించారు. డీలిమిటేషన్ లాంటి కీలక అంశంపై దక్షిణ రాష్ట్రాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# ట్రంప్ 'గోల్డ్ కార్డ్'కు ఫుల్ డిమాండ్

- ఒక్క రోజే 1000 సేల్
- 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే ఛాన్స్!

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన 'గోల్డ్ కార్డు'కు భారీ గిరాకీ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒక్కరోజే 1000 కార్డులను విక్రయించినట్లు అమెరికా వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ వెల్లడించారు. వీటి ద్వారా 5బిలియన్ డాలర్లు సేకరించామని ఓ పాడ్ కాస్ట్ లో చెప్పారు. అంతేకాకుండా లక్షలాది మంది ఈ కార్డును కొనేందుకు సిద్ధంగా ఉన్నారని, వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

'ప్రపంచ వ్యాప్తంగా 3.7 కోట్ల మందికి ఈ గోల్డ్ కార్డు కొనే సామర్థ్యం ఉంది. కనీసం 10లక్షల మందైనా ఈ కార్డును కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. అసలు ఈ కార్డును తీసుకురావలనే ఆలోచన ట్రంప్ నుంచి వచ్చినదే. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే మా బాధ్యత. దీన్ని అమలు చేసే ప్రణాళిక మా వద్ద ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు.

ఇన్వెస్టర్ వీసాతో మోసాలు

ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్ వీసా ఈబీ-5 స్థానంలో ఈ గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. 5 మిలియన్ డాలర్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామని తెలిపారు. వారంతా అమెరికాకు వచ్చి భారీగా ఖర్చుపెడితే స్థానికంగా ఉద్యోగాలు కూడా పెరుగుతాయని డొనాల్డ్ ట్రంప్ అప్పుడు పేర్కొన్నారు. ఇదే విషయంపై ఇటీవల లుట్నిక్ కూడా మాట్లాడారు. సుమారు 2.5లక్షల మంది ఈ గోల్డ్ కార్డు కొనేందుకు ఆసక్తి




చూపుతున్నట్లు తెలిపారు. EB-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నామని అన్నారు. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈబీ-5 వీసా విధానాన్ని అమెరికా 1990లో తీసుకొచ్చింది. వేలాది మంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది.

దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజాగా దీని స్థానంలో గోల్డ్ కార్డును ప్రవేశపెడుతున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

# అల్లర్లకు పాల్పడిన వారి నుంచే ఆస్తి నష్టం వసూలు

- డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తుల స్వాధీనం
- సీఎం దేవేంద్ర ఫడ్నవిస్



ముంబై: మహారాష్ట్రలోని నాగపూర్‌లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు.

సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటుచేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4-4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు.

అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో డీలిమిటేషన్‌పై జేఏసీ తదుపరి భేటీ



న్యూఢిల్లీ: నియోజక వర్గాల పునర్విభజనపై తమ వాణిని బలంగా వినిపించేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణకు దిగాయి. ఇందులో భాగంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో శనివారం నాడు తొలి జేఏసీ (JAC) సమావేశం జరిగింది. దీనికి కొనసాగింపుగా తదుపరి జేఏసీ సమావేశం హైదరాబాద్లో ఉంటుందని స్టాలిన్ ప్రకటించారు. చెన్నైలో జరిగిన జేఏసీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత కేటీఆర్, కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, టీఎంసీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ సమావేశానికి హాజరుకాలేదు. అయితే ముందస్తు కార్యక్రమాల కారణంగా తాను హాజరు కాలేకపోతున్నానని, డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి కార్యాచరణకు తన మద్దతు ఉంటుందని ఒక లేఖ రాశారు. ఆ లేఖను జేఏసీ సమావేశంలో చదివి వినిపించారు. బీజేడీ, సీపీఐ, ఐయూఎంఎల్, మరికొన్ని ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి భాగస్వామిగా ఉన్న పవన్ కల్యాణ్ సారథ్యంలోని శివసేన పార్టీ తమ ప్రతినిధులను ఎవ్వరినీ పంపలేదు.

**సికింద్రాబాద్ డివిజన్‌లోని కరీంనగర్ - రామగుండం - వరంగల్ - కాజీపేట సెక్షన్‌ను**

# తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు అనగా మార్చి 21, 2025న సికింద్రాబాద్ డివిజన్ లోని కరీంనగర్ - రామగుండం - వరంగల్ - కాజీపేట సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ మరియు ప్రధాన కార్యాలయం మరియు డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు తనిఖీ అంతటా పాల్గొన్నారు.

అరుణ్ కుమార్ జైన్ కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీని ప్రారంభించి, ప్రయాణీకుల సౌకర్యాలు మరియు స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని ఆయన సమీక్షించారు. (ఏ.బి.ఎస్.ఎస్.)లో భాగంగా రూ.25.89 కోట్ల వ్యయంతో స్టేషన్లో కొనసాగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలోనున్నపుడు అనుసరిస్తున్న భద్రతా విధానాలు, మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు. కరీంనగర్ నుండి రామగుండం సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీలో సిగ్నల్స్ భద్రతా అంశాలు, ట్రాక్ల నిర్వహణను సమీక్షించారు.

రామగుండం రైల్వే స్టేషన్‌ను జనరల్ మేనేజర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రయాణీకుల సౌకర్యాలు, సర్క్యులేటింగ్ ఏరియా, స్టేషన్‌మాస్టర్ కార్యాలయం మరియు స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 26.49 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. జనరల్ మేనేజర్ వరంగల్ రైల్వే స్టేషన్ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రయాణీకుల సౌకర్యాలు, వెయిటింగ్ హాల్ను సమీక్షించారు. స్టేషన్లోని ప్రయాణికులతో



కూడా సంభాషించారు. స్టేషన్‌లోని రైల్ కోచ్ రెస్టారెంట్ ను కూడా ఆయన సందర్శించి, వినియోగదారులతో సంభాషించారు. ఇంకా, స్టేషన్లో రూ. 25.41 కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులలో భాగంగా అనుసరిస్తున్న భద్రతా జాగ్రత్తలు, విధానాలను ఆయన పరిశీలించారు.తదనతరం జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సీనియర్ అధికారులతో కలిసి కాజీపేటలో సిబ్బందితో భద్రతా సమావేశాన్ని నిర్వహించారు. జనరల్ మేనేజర్ కాజీపేటలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు మరియు లోకో ఇన్స్పెక్టర్లతో సంభాషించి, పనిచేసే పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా మార్గదర్శకాలను పునరుద్ఘాటించారు.

# మన తేజస్‌లకు యూఎస్ ఇంజిన్లు

**శరవేగంగా సరఫరా చేసేందుకు సిద్ధం**



న్యూఢిల్లీ: భారత వాయుసేన తీవ్ర ఆందోళన మధ్య తేజస్ యుద్ధ విమానాల తయారీలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఈ ఎయిర్ క్రాఫ్ట్ లకు అమెరిన్ సంస్థ తయారీ ఇంజిన్లను అమర్చుతున్నారు. కానీ.. కొన్నాళ్లుగా ఇండియా-యూఎస్ ఎ మధ్య నెలకొన్న తీవ్ర ఆందోళనల మధ్య ఈ ఇంజిన్ల సరఫరాలో మరింత జాప్యం చోటుచేసుకోవచ్చని అంతా భావించారు. కానీ.. ఈ నెలలోనే తేజస్ యుద్ధ విమానాల్లోకి అవసరమైన అత్యంత శక్తివంతమైన ఇంజిన్లను సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ పరిణామాన్ని భారత్-అమెరికా వాణిజ్య సుంకాలపై ఆందోళనల నేపథ్యంలో భద్రతా రంగంలో చోటుచేసుకున్న పురోగతిగా అభివర్ణిస్తున్నారు. కాగా.. రెండేళ్ల జాప్యం తర్వాత ఆమెరికాకు చెందిన ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ తయారీదారు మేజర్ జీఈ..ఈ నెలలో హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ - హాల్‌కి ఆర్డర్ చేసిన 99 జీఈ-404 ఇంజిన్‌లలో మొదటిదాన్ని డెలివరీ చేయనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిఈ -404 ఇంజిన్లు తేజస్ మార్క్ 1- ఏ ఫైటర్లలో వినియోగిస్తున్నారు. ఈ ఇంజిన్ల రాకలో నెలకొన్న తీవ్ర జాప్యం కారణంగా.. యుద్ధ విమానాల కొరత ఏర్పడుతుందని భారత వైమానిక దళం - ఐఏఎఫ్ తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా సరఫరా చేయనున్న ఇంజిన్లల్లో మొదటిది ఇప్పటికే పరీక్ష దశలో ఉన్నట్లు చెబుతున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత ఈ నెలాఖరు నాటికి ఈ శక్తివంతమైన ఇంజిన్‌ను డెలివరీ చేయవచ్చని చెబుతున్నారు. కాగా.. 2025 లో మొత్తం 12 ఇంజిన్ల చొప్పున.. ప్రతీ ఏడాది 20 ఇంజిన్లు GE ద్వారా డెలివరీ అవుతాయని హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ అధికారులు భావిస్తున్నారు.

**ఒప్పదం ఏంటి.?**

దేశీయ తయారీ యుద్ధవిమానం అయిన తేజస్ యుద్ధ విమానంలో అమెరికా సంస్థ తయారు చేస్తున్న శక్తివంతమైన ఇంజిన్ వినియోగిస్తున్నారు. ఈ కారణంగానే.. 2021 లో అమోరికన్ డాలర్లు 716 మిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందం ఇరు దేశాల మధ్య కుదిరింది. ఇందులో భాగంగా.. హిందుస్థాన్ ఎయిరో నాటిక్స్ - హాల్ సంస్థకు ఇంజిన్ తయారీ సంస్థ 99-ఇంజిన్లను అందించాల్సి ఉంటుంది. అయితే.. డెలివరీలో తీవ్రమైన జాప్యం కారణంగా.. ఇండియన్ ఎయిర్ఫోర్స్ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఓ వైపు ఇండియన్ ఫైటర్ జెట్ ఇంజిన్ తయారు చేస్తూనే దేశీయంగా ఫైటర్ జెట్ఇంజిన్ తయారీకి ఇండియా ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా.. భారత్ - యూఎస్ మధ్య.. జాతీయ భద్రతా సలహాదారుల మధ్య క్రిటికల్,ఎమర్జింగ్ టెక్నాలజీల -iCET సాంకేతిక బదిలీ విధానంలో భాగంగా దేశీయంగానే శక్తివంతమైన GE-414 ఇంజిన్‌ను తయారు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పనిని అమెరికాకు చెందిన జీఈ సంస్థతో కలిసి DRDO పని చేస్తోంది. కాగా.. ఈ ఇంజిన్‌ను అధునాతన మల్టీ-రోల్ కంబాట్ ఎయిర్క్రాఫ్ట్ (AMCA)లో వినియోగించాలని చూస్తున్నారు.

**ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్ అసంతృప్తి**

ఇదిలా ఉండగా.. హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్‌కు చెందిన 83 ఎల్‌సిఏ ఎంకె -1ఏ దేశీయ ఫైటర్ జెట్ తేజస్ తయారీ, సరఫరాలో జాప్యంపై ఐఏఎఫ్ చీఫ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తనకు హాల్ సంస్థపై నమ్మకం లేదంటూ ఘాటుగానే స్పందించారు. అనేక సందర్భాల్లో తేజస్ యుద్ధ విమానాల అందజేతలోని జాప్యంపై బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. దీంతో.. కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రక్షణ కార్యదర్శి ఆర్ కె సింగ్ అధ్యక్షతన రక్షణ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రతిపాదిత ఐదో తరం యుద్ధ విమానాల కోసం వ్యాపార నమూనాను రూపొందించేందుకు ఈ కమిటీ సిఫార్సులు చేయాల్సిందిగా సూచించింది. ఈ కమిటీ అన్ని అంశాలను పరిశీలించి.. ఐదో తరం ఫైటర్ జెట్ అభివృద్ధి, తయారీలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి అవకాశం కల్పించాల్సిందిగా సూచించింది. భవిష్యత్తు కోసం, దేశ జాతీయ భద్రతా అవసరాలను తీర్చడానికి యుద్ధ జెట్లను తయారు చేసేందుకు.. ప్రభుత్వ రంగ సంస్థ అయిన హాల్ మాత్రమే కాకుండా ఇతర సంస్థలు పోటీలో ఉండాలని సూచించింది.

# హిడ్మా ఎక్కడ? అమిత్‌షాకు సవాల్

**మోస్ట్ వాంటెడ్ గ్రేట్ ఎస్కేప్**

రాయ్‌పూర్ : దండకారణ్యంలో నెత్తురు ఏరులై పారుతోంది. పచ్చని అడువులు ఎర్ర జెండాల రక్తంతో తడిసిపోతున్నాయి. తుపాకీ గొట్టాల గర్జనతో విప్లవం తల్లడిల్లుతోంది. వందలాదిగా మావోయిస్టులు నేలకొరుగుతున్నారు. 80 రోజుల్లోనే 120 మంది మావోయిస్టులు ఎన్ కౌంటర్ లో హతమయ్యారు. ఈ మధ్య కాలంలో ఇదే బిగ్ నెంబర్. అయితే, అడవుల్లో భద్రతా బలగాలు ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం తప్పించుకుంటూనే ఉన్నాడు. చిక్కడు, దొరకడు టైప్ లో చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్ మడ్ లో ప్రస్తుతం ఫుల్ యాక్టివ్ గా ఉన్నది హిడ్మానే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. ప్రతీసారీ హిడ్మా గ్రేట్ ఎస్కేప్ అవుతున్నాడు. హిడ్మా కోసం ఏకంగా 125 గ్రామాలను పూర్తిగా తమ కంట్రోల్ లోకి తీసుకుని కూంబింగ్ చేస్తున్నాయి ఆర్మ్డ్ ఫోర్సెస్.

**ఇంతకీ హిడ్మా ఎక్కడ?**

ఆపరేషన్ కగార్. సీఆర్పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలతో స్పెషల్ కూంబింగ్. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డైరెక్టా డీల్ చేస్తున్నారు. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని తేల్చి చెబుతున్నారు. అన్నట్టుగానే అబూజ్ మడ్ లో మావోలను ఏరిపారేస్తున్నారు. ఈ వారంలోనే 30 మందికి పైగా ఎన్ కౌంటర్లో మరణించారు. ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024లో ఛత్తీస్ గడ్ లో జరిగిన ఎన్ కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు చనిపోయారు. ఒకప్పుడు 14 రాష్ట్రాలలో ఉన్న వామపక్ష తీవ్రవాదం ప్రస్తుతం ఛత్తీస్ గడ్ కు మాత్రమే పరిమితమైంది. కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో టార్గెట్‌గా దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి కేంద్ర బలగాలు.

**హిడ్మా ఉనికిని స్పెషల్ ఫోర్సెస్ పసిగట్టాయా? :** దండకారణ్యంలో భద్రతా బలగాలకు సింహస్వప్నంగా మారిన మావోయిస్టు కీలక నేత మద్వీ హిడ్మానే ఇప్పుడు మెయిన్ టార్గెట్. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్ల నుంచి అతను తృటిలో తప్పించుకున్నట్టు తెలుస్తోంది. బహుషా గాయపడి కూడా ఉండొచ్చు అంటున్నారు. హిడ్మా ఉండే ప్రాంతాన్ని బలగాలు గుర్తించాయని.. ఇక ఎన్నో రోజులు తప్పించుకోలేడని చెబుతున్నారు. ఏ క్షణంలోనైనా హిడ్మాను



సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ చుట్టుముట్టే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారు.

**హిడ్మా కోసం 125 గ్రామాల్లో సెర్చ్ ఆపరేషన్**

హిడ్మా బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ఏరియాలో ఉన్నట్టు భద్రతా బలగాలకు సమాచారం ఉంది. ఆ మోస్ట్ వాంటెడ్ కోసం ఆ చుట్టుపక్కల ఉన్న 125 గ్రామాలను జల్లెడ పడుతున్నారు. థర్మల్ ఇమేజింగ్ టెక్నాలజీతో హిడ్మా ఆచూకీ గుర్తించడానికి నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన టీమ్‌ను తీసుకొచ్చి అటవీ ప్రాంతంలో గాలిస్తున్నారు. హిడ్మా ఉనికిని దాదాపు గుర్తించినట్టేనని తెలుస్తోంది. హిడ్మా నేలకొరిగితే.. మావోయిస్టు ఉద్యమానికి కోలుకోలేని ఎదురు దెబ్బే అంటున్నారు.

**హిడ్మాతో మావోయిజంకు ఎండ్ కార్డ్? :** మళ్లీ మావోయిజం పుంజుకోవడం అంత ఈజీ కాకపోవచ్చు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని భావించే రోజులు కావు ఇవి. కుటుంబాన్ని, సమాజాన్ని వదిలేసి.. తుపాకీ రాజ్యం కోసం ఎర్రజెండా పట్టుకుని అడవుల్లో తిరిగే ఆలోచన చేసే యువతరం ఇప్పుడు లేనే లేదు. పెత్తందారులు, దొరలు దాదాపు కనుమరుగయ్యారు. ఇప్పుడంతా హైటెక్ ప్రపంచం. ఫోన్తోనే సహవాసం. ఇన్నేళ్లూ అతికష్టం మీద మావోయిజాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు కానీ.. హిడ్మా లాంటి లీడర్ హతమైతే.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.

## కడుపుబ్బా నవ్విస్తున్న ఇదీ సంగతి

- సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఎమ్మెల్యేల హాస్యవల్లరి
- 'ఇదీ సంగతి..' రచయిత పొగర్తి నాగేశ్వరరావు
- సీఎం, డిప్యూటీ సీఎం చేతులమీదుగా సన్మానం




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నడూ లేనంత ఆనందంతో నవ్వి నవ్వి.. కుర్చీలోంచి లేచి మరీ చప్పట్లు కొడుతూ సంబ రపడటాన్ని ఇటీవల విజయవాడలో శాసనసభ, మండలి సభ్యుల క్రీడా పోటీల ముగింపు వేడుకల్లో చూశాం కదా.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు.. పొట్ట చెక్కలయ్యేలా నవ్వి హాస్యాన్ని ఆస్వాదించిన.. అద్భుతమైన సన్నివేశం ఆవిష్కృతమైన సంగతి తెలిసిందే. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వ పర్యవేక్షణలో సాగిన ఇదీ..సంగతి.. హాస్యవల్లరి రచయితగా గుంటూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు పొగర్తి నాగేశ్వరరావు పనిచేశారు. అందర్నీ నవ్వించి మెప్పించిన రచయితగా, సహాయ దర్శకునిగా పొగర్తి నాగేశ్వరరావును గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి చేతుల గౌరవ సన్మానం చేశారు. ప్రభుత్వం తరవున అదే కార్యక్రమంలో జ్ఞాపికను అందజేశారు. ప్రస్తుతం యూ ట్యూబ్, ఇన్ స్టా, ట్విట్టర్ సహా సోషల్ మీడియా ట్రెండింగ్ లో ఈ హాస్యవల్లరి సన్నివేశాలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు ఎమ్మెల్యే ఏడుకొండలు పాత్రలో పరకాయ ప్రవేశం చేసి స్కిట్టు ఆద్యంతం హాస్యం పండించారు. ఆయన పీఏగా గూడూరు ఎమ్మెల్యే సునీల్, కార్యకర్త లుగా ఎమ్మెల్యేలు విష్ణుకుమారాజు, జూల కంటి బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, కూన రవికు మార్ చేసిన హాస్యం కడువుబ్బా నవ్వించింది. ఇంటర్ తప్పిన తన తమ్ముడికి ఇంజనీరింగ్లో సీటు కావాలి, అన్నీ మన కాలేజీలే కదన్నా... ఒకటి ఇప్పించేయ్.. అని కార్యకర్తగా మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి,పది తప్పిన తన కూతురికి హెడ్మాస్టర్ పోస్టు డిగ్రీ సగమే చదివిన కొడుక్కి ఎస్పీ పోస్టు ఇప్పించమంటూ మరో కార్యకర్తగా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, సినిమా కథ రాశాను.. బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ ను ఒప్పించమంటూ మరో ఎమ్మెల్యే కూన రవికుమార్ అడగడం. అవన్నీ చేయలేమంటూ నచ్చజెప్పేం దుకు ఎమ్మెల్యే జి.వి. చేసిన ప్రయత్నం నవ్వులు పూయించింది.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది తీరని నష్టం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమన్నారు ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన నేడు జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సు నేపథ్యంలో ఆమె ఒక లేఖ ద్వారా తన అభిప్రాయాలను వెలిబుచ్చారు..జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమేనని అన్నారు.. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. సౌత్ రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని హెచ్చరించారు.. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని పేర్కొన్నారు షర్మిల. జనభా ప్రాతిపదికన డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్గా చేస్తామంటే ఊరుకునేది లేదని కేంద్రాన్ని ఆమె హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన వునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు 49+41+54 = 144 సీట్లు మాత్రమేనని గణాంకాలతో చెప్పారు.. ఇది కాదా వివక్ష చూపడం అంటే ? యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే.. సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితం. ఇది కాదా దక్షిణ భారతంకి జరిగే అన్యాయం ? అంటూ పేర్కొన్నారు షర్మిల.డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు షర్మిల. ఐక్యంగా పోరాటం చేస్తే తప్పా నియంత మోడీకి బుద్ధి రాదని అన్నారు. ఏపీలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు డిలిమిటేషన్ పై మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లేనని పేర్కొన్నారు.

# వాయిదాల్లో భవన నిర్మాణ ఫీజులు

- 10 శాతం వడ్డీని చెల్లించే విధంగా అంగీకారం
- బిల్డర్ల వినతికి అంగీకరించిన మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఐదేళ్లుగా కుదేలైన రియల్ ఎస్టేట్ రంగానికి తిరిగి ఊవుతెచ్చేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగంలో కీలకమైన బిల్డర్ల కోరిక మేరకు వారికి ఓ కీలక వెసులుబాటునిస్తూ అంగీకారం తెలిపింది.

తాజాగా మంత్రి నారాయణతో జరిగిన భేటీలో ఈ మేరకు రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు, అధికారులకు క్లారిటీ ఇచ్చారు. ఇది కచ్చితంగా బిల్డర్లకు తమ భవనాల నిర్మాణం వేగవంతం చేసేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.రాష్ట్రంలో భవన నిర్మాణాలు చేసే బిల్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బిల్డింగ్ ఫీజుల్ని వాయిదాల్లో చెల్లించేందుకు మంత్రి నారాయణ అంగీకరించారు.

ప్రస్తుతం బిల్డర్లు భవన నిర్మాణం ప్రారంభించగానే ఆయా ఫీజుల్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇలా భవన నిర్మాణం పూర్తి కాక ముందే ఫీజులు ప్రభుత్వానికి చెల్లించడం తమకు భారంగా మారిందని వారు తెలిపారు. అలా కాకుండా భవన నిర్మాణం పూర్తయి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చేలోగా వాటిని వాయిదాల్లో చెల్లించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

దీంతో ప్రభుత్వం ఈ ఫీజుల్ని భవన నిర్మాణం ప్రారంభమైన తర్వాత వాయిదాల్లో 10 శాతం వడ్డీతో కలిపి చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. తద్వారా వారిపై ఆర్ధిక భారం తగ్గనుంది. అదే సమయంలో 300 చదరవు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింవు, 300-500 చదరవు మీటర్లలో నిర్మించే భవనాలకు సెట్ బ్యాక్ తగ్గింవుతో పాటు టీడీఆర్ బాండ్లు వాడుకునే అవకాశం కల్పించాలన్న విజ్ఞప్తిపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో ఆయా విషయాల్లోనూ వారికి ఊరటదక్కే అవకాశం ఉంది.

మరోవైవు బిల్డింగ్ పర్మిషన్ల కోసం సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆన్ లైన్ లో ప్లాన్ దరఖాస్తు చేసేందుకు ఇచ్చే సర్వేయర్ లైసెన్స్ ను కేవలం రూపాయికే ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

దీంతో ప్రస్తుతం రూ.5 వేలుగా ఉన్న ఈ ఫీజు కాస్తా రూపాయికి తగ్గబోతోంది. అలాగే భవన నిర్మాణాలకు ఫాస్ట్ ట్రాక్ విధానంలో అనుమతుల జారీ విషయంలోనూ చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక మైలురాయి చేరాం



ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం ఓ చారిత్రాత్మక మైలురాయికి చేరింది. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనుగోలు చేయని విధంగా కూటమి ప్రభుత్వం 22వ తేదీ ఉదయం నాటికి రూ. 8,003 కోట్ల మేర ధాన్యం కొనుగోళ్లు చేసి చారిత్రాత్మక మైలురాయిని చేరిందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుంచి అనంతవురం వరకు ప్రతి జిల్లాలోనూ రైతులను ఏమాత్రం ఇబ్బందిపెట్టకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించినట్లు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో 34,78,445 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు, తూకం తేడాలు, తేమ శాతం తేడాలు లేకుండా నిబద్ధతతో ధాన్యం కొనుగోలు చేయడం కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. శనివారం సాయంత్రం తెనాలిలోని మంత్రి మనోహర్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అన్నదాతలు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి నానా తంటాలు పడేవారు. దళారీల ప్రమేయంతో అహర్నిశలు శ్రమ చేసి పండించిన పంటను సరైన ధరకు అమ్ముకోలేక మధనపడేవారు. అప్పటి ప్రభుత్వమే ఏ మిల్లర్ కు అమ్మాలో కూడా నిర్ణయించేది. మిల్లుల దగ్గర రాత్రింబవళ్లు వేచి చూసి మరి ధాన్యం అమ్ముకోవలసిన పరిస్థితి ఉండేది. ఎంత చేసిన సరైన మద్దతు ధర రాక తేమశాతం పేరు చెప్పి అన్నదాతను నిలువునా మోసం చేసేవారు.

# చలివేంద్రాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- చలివేంద్రం ద్వారా ప్రజలకు మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీదే అని వెల్లడించిన మంత్రి దుర్గేష్
- ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవిలో నిడదవోలులో పట్టణంలోని 28 వార్డుల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా మంచినీరు సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

వడదెబ్బ తగిలే అవకాశముండంతో ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని సూచించారు. ఏవైనా పనులు ఉంటే ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకోవాలన్నారు. ఇంట్లోనే ఉండేందుకు ప్రయత్నించాలని, తప్పనిసరైతే చేతిలో వాటర్ బాటిల్, గొడుగు, టోపీలు, కాటన్ దుస్తులు ధరించి బయటికి రావాలని సూచించారు. ప్రభుత్వం తరవున అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రుల్లో ఎలక్ట్రోల్ వాటర్, ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై వైద్యశాఖాధికారులతో చర్చించానన్నారు. డీహైడ్రేషన్ కాకుండా ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ పలువురికి మజ్జిగ, మంచినీళ్లను తన చేతుల మీదుగా స్వయంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చి నెల నుండే రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందన్నారు.ప్రత్యేకించి నిడదవోలు ప్రాంతంలో ఎండలు మరీ ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పై ఉందన్నారు. ఈ క్రమంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో నిడదవోలు పట్టణంలో మూడు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం ఆ సంఖ్య 6కు పెంచాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించానన్నారు. ఎక్కడెక్కడ మంచినీటి సదుపాయం లేదో గుర్తించి ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నిత్యం మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించానన్నారు.



వేసవి కాలంలో నీళ్లు దొరకడం లేదన్న సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అవసరమైతే అదనవు ట్యాంకర్లు ఏర్పాటు చేసైనా సరే ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు.చలివేంద్రం ద్వారా మున్సిపాలిటీ అందించే నీరు, మజ్జిగ విషయంలో నాణ్యతకు లోటులేదన్నారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కార్యాలయ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.

## జైలు నుంచి విడుదలైన పోసాని



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేత, టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళికి ఎట్టకేలకు జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. గత నెలలో తొలిసారి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యల కేసులో అరెస్టు తర్వాత ఆయనపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు నమోదయ్యాయి. అలాగే సీఐడీ కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు మార్ఫింగ్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మరో కేసు నమోదు చేసింది. ఇతర కేసుల్లో ముందుగా బెయిల్ లభించినా సీఐడీ కేసులో మాత్రం పోసానికి జైలులోనే ఉండిపోక తప్పలేదు. ఈ నేపథ్యంలో నిన్న గుంటూరులోని సీఐడీ కోర్టు.. పోసాని కృష్ణమురళికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ షరతుల్లో ఒకటైన పూచీకత్తు సమర్పణ ఆలస్యం కావడంతో నిన్న ఆయన జైలు నుంచి విడుదల కాలేదు. ఇవాళ మాత్రం బెయిల్ షరతులు పూర్తి చేసి ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం హైదరాబాద్ లోని ఇంటికి బయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో పోలీసుల దర్యాప్తుకు సహకరించాలనే షరతుపై పోసాని కృష్ణమురళికి పలు కోర్టులు బెయిల్ ఇచ్చాయి.

అలాగే మరికొన్ని కేసుల్లో నోటీసు ఇచ్చి విచారణ జరపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు ఏ క్షణమైనా తిరిగి ఆయన్ను విచారణకు రమ్మని పిలిచే అవకాశాలు కూడా లేకపోలేదు. గతంలోనూ పోలీసులు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ లభించిన తర్వాత జైలు నుంచి విడుదలయ్యే లోపే సీఐడీ పోలీసులు తమ కేసులో పీటీ వారెంట్ దాఖలు చేసి ఆయన్ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయన జైల్లోనే ఉన్నారు. చివరికి 26 రోజుల జైలు జీవితం తర్వాత పోసాని ఇవాళ విడుదలయ్యారు. దీంతో ఆయనకు పూర్తి ఊరట లభించినట్లయింది.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎండల్లో రాష్ట్ర ప్రజలకు చల్లటి శుభవార్తను అమరావతి వాతావరణశాఖ వినిపించింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అలాగే గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, తీర ప్రాంతాల్లో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ తరహా వాతావరణం ఈ నెలాఖరు

# నాలుగు రోజుల్లో వర్షాలు

### వాతావరణ శాఖ హెచ్చరిక

వరకు కొనసాగే అవకాశం ఉంది. దీంతో ప్రజలు హమ్మయ్య అనుకుంటున్నారు. కొద్దిరోజులుగా ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వార్తతో వర్షం కురవకుండానే వారిపై చల్లటి జల్లులు పడినట్లైంది.

బలహీనపడిన ద్రోణి బంగాళాఖాతంలో ఒడిసా రాష్ట్రం నుంచి దక్షిణ విదర్భ వరకు ద్రోణి ఏర్పడింది. చత్తీస్ గడ్ వరకు విస్తరించిన ఈ ద్రోణి బలహీనపడింది. దీంతో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావం వల్లే నాలుగు రోజులపాటు ఏపీలో వర్షాలతోపాటు చల్లటి వాతావరణం నెలకొననుంది. రాయలసీమలో తేలికపాటి నుంచి సాధారణ వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాలో మోస్తరు వానలు, ఉరుములు, పిడుగులు పడతాయి. ఉత్తర కోస్తాలో మోస్తరు వర్షాలతోపాటు తేలికపాటి జల్లులు పడతాయి. ఏపీతోపాటు తెలంగాణలో కూడా వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం రాత్ర హైదరాబాద్ నగరంలో ఉరుములు, మెరువులతో భారీ వాన కురిసింది. 23వ తేదీ వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.మార్చిలోనే ఎండలు మండిపోతున్నాయి రెండు రాష్ట్రాల్లోను వేసవికాలం రాకుండానే మార్చి నెలలో ఎండలు మండిపోతుండటంతోపాటు కొన్ని ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ప్రస్తుతం వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో 40.9, 40.6 డిగ్రీల చొప్పున అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులకు కావుకొచ్చిన దశలో మామిడికాయలు రాలిపోయాయి. అలాగే విత్తనాలు వేసి పంట మొలకెత్తే సమయంలో ఈ నెలాఖరు వరకు వానలు పడతాయని వాతావరణ కేంద్రం తెలపడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఖండించిన సీఎం

### ఘటనపై డీజీపీతో సమీక్ష...కఠిన చర్యలకు ఆదేశం



అమరావతి, మార్చి : తూర్పు గోదావరి జిల్లా, గోపాలవురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం, దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను సీఎం చంద్రబాబు నాయుడు ఖండించారు. భారతరత్న అంబేద్కర్ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి...కుట్రతో ఇటువంటి నేరాలకు పాల్పడతున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు, ఆయా వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించేవారిపట్ల అత్యంత కఠిన వ్యవహరించి, ఇటవుంటి ఘటనలు వునరావృతం కాకుండా చూడాలని అన్నారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేవారిపై నిఘా ఉంచాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# అత్యాధునిక హజ్ హౌస్ నిర్మిస్తాము

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు
- రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని
- హాజరైన ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, రాజగోపాల్ శ్రీరామ్ (తాతయ్య), తంగిరాల సౌమ్య, వసంత కృష్ణ ప్రసాద్,
- ముస్లిం మత పెద్దలతో కలిసి ఎంపి కేశినేని ప్రార్థనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టిడిపి ముస్లిం సమాజానికి అండగా వుంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చెప్పినట్లు ఇమామ్ , మౌజమ్ లకు పదివేలు, ఐదువేల రూపాయలు గౌరవవేతనం అందిస్తున్నారు. చెప్పిన మాట మీద నిలబడే వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు.

గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమ నిర్వహణ జరిగింది. ముస్లిం మత పెద్దలతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి ఖర్జూర పండ్లు అరగించారు. అనంతరం విందులో పాల్గొన్న ముస్లిం సొదరులకు ఎంపి కేశినేని శివనాథ్ స్వయంగా వడ్డన చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, వసంతకృష్ణ ప్రసాద్, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొన్నారు.

ప్రార్థనలు అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆ అల్లా దయవల్ల దేశం, రాష్ట్ర బాగుండాలన్నారు. విజయవాడ ఆటోనగర్ లోని ఆటో మొబైల్ రంగంలో ముస్లిమ్స్ చాలా మంది పనిచేస్తున్నారు. ముస్లిం సామాజిక వర్గం విజయవాడ నగర అభివృద్ధిలో వారి పాత్ర చాలా ఉందని పేర్కొన్నారు. చిన్నతనం నుంచి ముస్లిం సోదరులతో కలిసి తిరిగాను...వారికి ఆత్మీయుడిగా వుంటానని తెలిపారు. ఏ సమస్య వున్నా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఏ ఇబ్బంది లేకుండా అండగా వుంటానన్నారు. హైదరాబాద్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న సమయంలోనే హజ్ హౌస్ నిర్మాణం జరిగిందని, అంతకంటే అత్యాధునికంగా హజ్ హౌస్ ను నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం ఉర్దూ



కాలేజీ టిడిపి ప్రభుత్వంలోనే ఏర్పాటు చేయటం జరిగిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు కు అన్ని కులాలు, మతాలపై ఒకే విధమైన ప్రేమ వుంటుందన్నారు. ముస్లిమ్ సమాజం ఎంత స్వచ్ఛంగా నీతినియమాలతో వుంటారో అదే విధంగా తాము వుంటామని చెప్పారు. ముస్లిం సోదరలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి రాష్ట్ర నాయకులు జంపాల సీతారామయ్య,గన్నే ప్రసాద్, మాదిగాని గురునాథం, విజయవాడ అర్బన్ మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ఫిరోజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ వద్దు

- దీని వలన ఉత్తరాదిలో సీట్లు పెరుగుతాయి
- దక్షిణాదికి తగ్గుతాయి : వైఎస్ జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డీలిమిటేషన్ (నియోజకవర్గాల వునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కారణంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు.

పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైవు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

# విపత్తుల నిర్వహణలో అత్యాధునిక కమ్యూనికేషన్ పరికరాల వినియోగం కీలకం

- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (విపత్తుల నిర్వహణ) అర్ పి సిసోడియా
- రసాయన కర్మాగారాల వద్ద గాలి నాణ్యత పర్యవేక్షణ పరికరాలు
- డ్రోన్ టెక్నాలజీ వినియోగం వాట్స్ యాప్ ద్వారా విపత్తుల నిర్వహణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విపత్తుల నిర్వహణలో అత్యాధునిక కమ్యూనికేషన్ పరికరాలు అత్యవసరమని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్ , సర్వే సెటిల్మెంట్) , ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్.పి. సిసోడియా పేర్కొన్నారు. తీరప్రాంతాల్లో ఎమ్మార్వో స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి అధికారికి శాటిలైట్ ఫోన్లు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తద్వారా విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణనష్టం నివారించవచ్చని చెప్పారు. శనివారం విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లలో కొనుగోలు చేసిన పరికరాల వినియోగ స్థితి, రాబోయే వర్షాకాలానికి అవసరమైన సన్నద్ధత, బడ్జెట్, తీవ్ర ఉష్ణప్రవాహాల (హీట్ వేవ్స్) కోసం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. జిల్లాల స్థాయిలో మానవ వనరులు, పరికరాల అందుబాటు పరిస్థితులను అంచనా వేసి, తుపానుల హెచ్చరికా కేంద్రాల పనితీరును సమీక్షించారు.

సమావేశంలో హానికర, రసాయన కర్మాగారాల సమీపంలో గాలి నాణ్యత పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వాయు కాలుష్యం లేదా రసాయన గ్యాస్ లీకేజీ వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలానికి ముందుగా జి ఐ ఎస్ ప్లాట్ఫార్మ్ను సిద్ధం చేయడంతో పాటు, ఐ ఓ టి పరికరాలను వినియోగించి ఆన్లైన్ డేటాను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సిసోడియా మాట్లాడుతూ, విపత్తుల నిర్వహణలో డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసరమైన డ్రోన్ పైలెట్లను ఎంపానెల్ చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. నైట్ విజన్ డ్రోన్ల ప్రాముఖ్యతను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం వాట్స్ అప్ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చిందని, అదే విధంగా విపత్తుల నిర్వహణలో వినియోగించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాట్స్ అప్ ఆధారిత సమీకృత విపత్తుల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికా రులకు సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విపత్తుల నిర్వహణ విధానాన్ని రూపొందించాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు.

సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం

ప్రపంచ బ్యాంకు నిధులతో అమలవుతున్న ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్ట్ పరిధిలో కొనుగోలు చేసిన పరికరాలు, అందుబాటులో ఉన్నవి, ప్రస్తుతం వినియోగంలో ఉన్నవి అనే అంశాలపై పూర్తి స్థాయి నివేదిక అందించాలని సిసోడియా అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ కోసం ఇప్పటికే ఉన్న యాప్ను మరింత మెరుగుపరచాలని, కొత్త ఫీచర్లు జోడించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. విపత్తు సమయంలో ప్రజలకు తక్షణమే సమాచారం అందించేలా ఈ యాప్ను ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రొనంకి కుర్మనాథ్ పాల్గొని నిర్వహణ విధానాలను బలోపేతం చేసే దిశగా తన సూచనలు అందించారు.



# ఆరంభం అదిరింది

## ఆటపాటలతో అలరించిన శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా, దిశా పటానీ

## వర్ష హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తూ భారీగా హాజరైన అభిమానులు

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ గురువారం రాత్రి కోల్కతాలోని ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్లో ప్రారంభమైంది సినీ ప్రముఖులు శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా, దిశా పటానీ వంటి స్టార్స్ మూడ్ సెట్ చేయడంతో ప్రారంభ వేడుక గ్రాండ్గా జరిగింది. కోల్కతాలో మెగా టోర్నమెంట్ స్టైల్గా ప్రారంభమైనందున అభిమానులు సంగీతం, వినోదం మరియు క్రికెట్ గొప్ప మిశ్రమాన్ని ఆహుతులు, ప్రేక్షకులు ఆస్వాదించారు.. కోల్కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) మధ్య సీజన్ ఓపెన్ మ్యాచ్లో వర్షం కురుస్తుందని వాతావరణ నివేదిక ఉన్నప్పటికీ "ఆరెంజ్ అలర్ట్" జారీ చేసినా ప్రేక్షకులు మాత్రం భారీ ఎత్తున ఈ ఆరంభ వేడుకలకు హాజరయ్యారు..**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ - 2025 ఆరంభ వేడుకలు అట్టహాసంగా సాగాయి. కోల్కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ మైదానంలో బాలీవుడ్ సెలబ్రిటీలు తమ ఆట, పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

డిఫెండింగ్ చాంపియన్ కోల్కతా నైట్ రైడర్స్(కేకేఆర్) జట్టు సహ యజమాని, బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ మైదానంలో సందడి చేశఋూడు. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సారథి రజత్ పాటిదార్లతో కాసేపు ముచ్చటించాడు. అనంతరం వేదికపైకి వచ్చి తనదైన శైలిలో ప్రసంగించాడు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన క్రికెట్ లీగ్గా వెలుగొందుతున్న ఐపీఎల్లో భాగం కావడం సంతోషంగా ఉందని షారుఖ్ హర్షం వ్యక్తం చేశాడు.

అతడు పరుగుల యంత్రమని ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీతో షారుఖ్ ఖాన్ సరదాగా మాట్లాడాడు. ఆ తర్వాత కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు సంచలన ఆటగాడు రింకు సింగ్ ను వేదిక మీదికి పిలిచాడు.." విరాట్ కోహ్లీ అద్భుతంగా ఆడుతున్నాడు. రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి ఆటగాళ్లకు మీరు పోటీ ఇస్తారా" అని రింకూ సింగ్ ను షారుక్ ఖాన్ ప్రశ్నించాడు.." నేను ఈ తరం ఆటగాడిని. వారు ఎప్పుడు పాత తరం ఆటగాళ్లు కాదు. వారిని చూసి ప్రతి సందర్భంలో స్పూర్తి పొదుతూనే ఉంటానని"రింకూ సింగ్ బదులిచ్చాడు. ఇక రింకు సింగ్ తో కలిసి షారుక్ ఖాన్ డాన్స్ వేశాడు. వారిద్దరిని చూసి విరాట్ కోహ్లీ పడి పడి నవ్వాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ కూడా షారుక్ ఖాన్ తో కలిసి డాన్స్ వేశాడు. ఇక బిసిసిఐ పెద్దలతో పాటు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న వివిధ సెలబ్రిటీలను షారుక్ ఖాన్ వేదిక మీద ఆహ్వానించారు..కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు కెప్టెన్ అజింక్య రహనే, రాయల్ చాలెంజర్స్ జట్టు కెప్టెన్ రజత్ పాటిదర్ ట్రోఫీని వేదిక మీద తీసుకొచ్చారు అనంతరం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీతో పాటు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, కార్యదర్శి దేవజిత్ సైకియా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్లను వేదిక మీదకు ఆహ్వానించగా... ఐపీఎల్-18 కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. . . ఒకరికి ఒకరు తినిపించుకున్నారు తద్వారా ఐపీఎల్ 2025 సీజన్ ను ఘనంగా ప్రారంభించినట్టు సంకేతాలు ఇచ్చారు. చివరికి జాతీయ గీతంతో ప్రారంభం వేడుకలను ముగించారు.ఇక, ఐపీఎల్ ఆరంభ వేడుకలు ఆదివారం కూడా కొనసాగబోతున్నాయి. ఆదివారం చెన్నైలోని చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. రాత్రి 7:30 గంటలకు చెన్నైలో ఈ మ్యాచ్ ప్రారంభం కాబోతోంది. అంతకంటే ముందు సెన్సెషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ప్రదర్శన చెన్నై అభిమానులను అలరించబోతోంది. ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు చిదంబరం స్టేడియంలో అనిరుధ్ ప్రదర్శన ఉంటుంది.







ఆ తర్వాత ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్ తన గాత్రంతో ప్రేక్షకులను సమ్మోహనపరిచింది. హిందీ పాటలతో పాటు పుష్ప-2 సినిమాలోని పాపులర్ సాంగ్ .."సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ".. తెలుగులో పాడటం విశేషం.ఆ తర్వాత స్టార్ హీరోయిన్ దిశా పటానీ హుషారైన స్టెప్పులతో అభిమానులను ఉర్రూతలూ గించింది.

### షారుక్ ఖాన్ హెూస్ట్ గా..

ఈ వేడుకలకు షారుఖ్ ఖాన్ హెూస్ట్ గా వ్యవహరించాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఆటగాడు విరాట్ కోహ్లీ ని వేదిక మీదికి ఆహ్వానించాడు.. 18 సీజన్లుగా విరాట్ కోహ్లీ ఆడుతున్నాడని.. అతడు గొప్ప ఆటగాడని.. అతడు ఇలాంటి ఇన్నింగ్స్ మరిన్ని ఆడాలని ఆకాంక్షించాడు.





















# ఆరంభ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్

# బెంగళూరు బోణీ

ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బోణీ కొట్టింది. శనివారం జరిగిన టోర్నీ ఆరంభ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్కతా నైట్ రైడర్స్ జట్టును దాని సొంతగడ్డపై ఓడించింది. ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. 18వ ఎడిషన్లో తొలి విజయం సాధించిన జట్టుగా ఆర్సీబీ నిలిచింది. కేకేఆర్ నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యాన్ని మరో 22 బంతులు ఉండగానే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.



ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే ఓపెనర్ క్వింటన్ డికాక్ (4) వికెట్ త్వరగానే కోల్పోయినా.. కేకేఆర్ మాత్రం ఓ దశలో 9.5 ఓవర్లలో 107/1తో నిలిచింది. ఓపెనర్ సునీల్ నరైన్ 26 బంతుల్లో 44 రన్స్, అజింక్య రహానే 31 బంతుల్లో 56 పరుగులు చేయడంతో కోల్కతా భారీ స్కోరుపై కన్నేసింది. కానీ పుంజుకున్న ఆర్సీబీ బౌలర్లు.. వరుసగా వికెట్లు పడగొట్టారు. దీంతో ఆ జట్టు అనుకున్నదానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో కేకేఆర్.. 174/8 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో ఏకంగా 7 వికెట్ల తేడాతో బెంగళూరు విజయం సాధించింది. చివరి వరకు ఆడిన కోహ్లీ%ౌ% జట్టును విజయతీరాలకు చేర్చాడు. 22 బంతులు మిగిలి ఉండగానే.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో 59 పరుగులు చేసి నాట్ అవుట్ గా నిలిచాడు కోహ్లీ.

ఇది ఇలా ఉండగా%ౌ% అంతకు ముందు టాస్ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు %ౌ% మొదట బౌలింగ్ తీసుకునేందుకు నిర్ణయం తీసుకుం ది. దానికి తగ్గట్టుగానే బౌలర్లు కూడా అద్భుతంగా బౌల్ చేశారు. దీంతో కోల్కత్తా నైట్ రైడర్స్ జట్టు సొంత గడ్డపై కూడా పెద్దగా రాణించలేదు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 174 పరుగులు మాత్రమే చేసింది కోల్కతా నైట్ రైడర్స్. టాప్ ఆర్డర్ అలాగే మిడిల్ ఆర్డర్ ప్లేయర్లు పెద్దగా రాణించకపోవడంతో.. తక్కువ స్కోరు చేసింది. కోల్కత్తా నైట్ రైడర్స్బ్యా టర్లలో సునీల్ నరైన్ 44 పరుగులు చేసి దుమ్ము లేపగా%ౌ% కెప్టెన్ అజింక్య రహానే 56 పరుగులతో రాణించాడు.

మిడిల్ ఆర్డర్లో కొత్త కుర్రాడు రఘువంశీ 30 పరుగులు టచ్ లోకి వచ్చాడు. కానీ చివరి వరకి రఘువంశి ఆడక పోవడంతో కేకేఆర్ తక్కువ పరుగులు చేసింది. అయితే డిపెండింగ్ ఛాంపియన్ కోల్కత్తా నైట్ రైడర్స్ %ౌ% పెట్టిన 175 పరుగుల లక్ష్యాన్ని%ౌ% రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు అవలీలగా చేదించింది. ఏమాత్రం భయపడకుండా బ్యాటర్లు%ౌ% కోల్కత్తా నైట్ రైడర్స్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. దీంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంటులో మొదటి విక్టరీ నమోదు చేసింది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు.

**చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్లో ఏకంగా నాలుగు జట్లపై 1000కి పైగా పరుగులు చేసిన తొలి ప్లేయర్గా చరిత్ర సృష్టించి రికార్డు లోకి ఎక్కాడు విరాట్ కోహ్లీ. కేకేఆర్ పైన%ౌ% 1000 పరుగులు చేసుకొని ఈ రికార్డు సృష్టించాడు. గతంలో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ , ఢిల్లీ క్యాపిటల్స్ జట్లపై 1000 కి పైగా పరుగులు చేసిన విరాట్ కోహ్లీ ఇవాళ కేకేఆర్ పై 1000 పరుగులు చేసుకున్నాడు. ఇలా నాలుగు జట్లపై వెయ్యికి పైగా పరుగులు చేసిన తొలి ప్లేయర్ గా గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు.

ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా అత్యధికంగా 3 వికెట్లు తీశాడు. జోష్ హేజిల్వుడ్ 2, యశ్ దయాళ్, రసిక్ దార్ సలామ్, సుయాశ్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు.

రాణించిన రహానె..

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన కోల్కతా.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్య రహానె (56బీ 31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సు) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. సునీల్ నరైన్ (44బీ 26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సు) కూడా మెరిశాడు. అంగ్రిష్ రఘువంశీ (30బీ 22 బంతుల్లో 2 సిక్సు, 1 ఫోర్) రాణించాడు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్య 3, హేజిల్ వుడ్ 2, సుయాశ్ శర్మ, రసిఖ్ సలామ్, యశ్ దయాల్ తలో వికెట్ తీశారు.

. మొదట అద్భుతంగా ఆడిన కేకేఆర్ బ్యాటర్లను అనంతరం ఆర్సీబీ బౌలర్లు కట్టడి చేశారు. ఐపీఎల్ 2025 ప్రారంభ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన కోల్కతా నైట్ రైడర్స్ 8 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది.



కేకేఆర్ బ్యాటర్లలోసునీల్ నరైన్ ఓపెనర్గా 26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 44 పరుగులు చేయగా, అజింక్య రహానె 31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. కెప్టెన్ 56 పరుగులు చేయగా, అంగ్రిష్ రఘువంశీ 22 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్ తో 30 పరుగులు చేశాడు. ఆర్సీబీ తరఫున కృనాల్ పాండ్యా 3 వికెట్లు, జోష్ హాజిల్వుడ్ 2 వికెట్లు పడగొట్టారు. మ్యాచ్ ప్రారంభంలో ఆర్సీబీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కేకేఆర్ కు ఆరంభంలో ఎదురుదెబ్బలు ఇచ్చింది. తొలి మూడు ఓవర్లలో కేకేఆర్ 9 పరుగులు మాత్రమే చేసి మొదటి వికెట్ ను కూడా కోల్పోయింది. అనంతరం సునీల్ నరైన్, అజింక్యా రహనే బాధ్యత తీసుకుని పరుగుల వర్షం కురిపించారు. వీరిద్దరూ కలిసి 103 పరుగుల భాగస్వామ్యంతో కేకేఆర్ స్కోర్ బోర్డు పరుగులు తీసింది. రహానే తన హాఫ్ సెంచరీతో బలమైన స్థితికి తీసుకెళ్లాడు

**తడబడిన మిడిల్ ఆర్డర్**

సునీల్ నరైన్ 9.6వ ఓవర్ లో 44 పరుగులకు ఔట్ అయిన తర్వాత కేకేఆర్ మిడిల్ ఆర్డర్ తడబడింది. ఆ తర్వాత వికెట్లు పడిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో జట్టు ఒత్తిడిలో పడింది. ఆండ్రీ రస్సెల్ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. త్వరలోనే ఔట్ అయ్యాడు. కేకేఆఱ్ స్కోరు 107/1 నుండి 150/6గా మారింది. చివరి ఓవర్లలో హర్షిత్ రాణా, రమణ్దీప్ సింగ్ కొన్ని మంచి షాట్లు ఆడారు కానీ వారు జట్టును పెద్ద స్కోరుకు తీసుకెళ్లలేకపోయారు. 19.5వ ఓవర్లో హర్షిత్ రాణా వికెట్ పడటంతో కేకేఆర్ కష్టాలు మరింత పెరిగాయి. చివరికి కేకేఆఱ్ 20 ఓవర్లలో 174/8 మాత్రమే చేయగలిగింది

**రాణించిన ఆర్సీబీ బౌలర్లు**

ఆర్సీబీ తరఫున జోష్ హేజిల్ వుడ్, యష్ దయాల్ బాగా బౌలింగ్ చేశారు. ప్రారంభంలో హేజిల్వుడ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయగా, చివరి ఓవర్లలో దయాల్ కొన్ని కీలకమైన వికెట్లు పడగొట్టాడు. కృనాల్ పాండ్యా కూడా మిడిలార్డర్లో అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు



సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
ఆదివారం
23 మార్చి 2025

సూర్య సినిమా

# ‘ఓదెల 2’లో భైరవి పాత్ర చేయడం నా అదృష్టం- తమన్నా భాటియా



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘ఓదెల 2’లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ‘ఓదెల రైల్వే స్టేషన్’కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్‌ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. రిలీజ్ డేట్ పోస్టర్ తమన్నాను ఊహించని లుక్‌లో ప్రజెంట్ చేసింది. ఆభరణాలతో సాంప్రదాయ దుస్తులలో ధరించి, ఆమె ఒక సాధారణ మహిళగా కనిపిస్తునే ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, గాయం గుర్తులు క్యారెక్టర్ పై చాలా క్యూరియాసిటీనీ పెంచాయి. వారణాసి నేపథ్యం మిస్టీరియస్ లేయర్ ని యాడ్ చేస్తున్నాయి. హెబా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా బ్లెండ్ చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. సౌందరరాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ నిర్వర్తించగా, రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్. అద్భుతమైన టెక్నికల్ టీంతో ఓదెల 2 ఒక మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న సినిమా ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. హారర్, థ్రిల్లర్ చిత్రాలకు అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఓదెల 2 కథనం, సాంకేతిక అంశాల పరంగా ఇంతకు ముందు ఎప్పుడూ చూడని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది పార్ట్-2 ఐడియా చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఎక్సైటింగ్ గా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ట్ లెవెల్ లో తీశారు. నేను ఏ సినిమా చేసిన ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఉండాలని కోరుకుంటాను. అలాంటి కొత్త ఎక్స్పీరియన్స్‌ని ఇచ్చే సినిమా ఇది. భైరవి క్యారెక్టర్ చేయడం యాక్టర్‌గా అదృష్టంగా భావిస్తున్నాను. నా కెరీర్ లో హైయెస్ట్ ఐషాట్ క్లోజప్స్ ఉన్న సినిమా ఇదే. భైరవి క్యారెక్టర్‌ని బీలవబుల్, నేచురల్, మ్యాజికల్ గా చూపించడం నిజంగా బిగ్ ఛాలెంజ్. మధు గారు సినిమాని చాలా గ్రాండ్‌గా నిర్మించారు. ఇది గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండే సినిమా. తప్పకుండా అందరికీ గ్రేట్ బిగ్ స్క్రీన్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది’అన్నారు. యస్ జె సూర్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. వీర ధీర శూర ప్రమోషన్ కోసం ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. సినిమా ట్రైలర్ టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మంచి కంటెంట్ ఎక్కడున్నా సరే తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తున్నారు. హాలీవుడ్ డైరెక్టర్ మార్టిన్ స్కోర్సెస్ అంటే డైరెక్టర్ అరుణ్ గారికి చాలా పిచ్చి. ఒకవేళ మార్టిన్ స్కోర్సెస్ రాజమండ్రిలో సినిమా చేస్తే ఎలా ఉంటుందో ఈ సినిమా అలా ఉంటుంది. రంగస్థలం లాంటి రా అండ్ రస్టిక్ సినిమా ఇది. ఇక్కడ స్పైడర్ సినిమా చేశాను. అలాగే చాలా సినిమాలు డబ్బింగ్ రూపంలో వచ్చాయి. అన్ని పాత్రలకి మంచి రెస్పాన్స్ వచ్చింది. నాని గారితో చేసిన సరిపోదా శనివారం సినిమాకి ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైనటువంటి స్పందన వచ్చింది. ఖుషి సినిమాతో డైరెక్టర్ గా ఎంత మంచి స్థాయి దొరికిందో యాక్టర్ గా సరిపోదా శనివారంతో అలాంటి ఆదరణ తెలుగులో లభించింది. వీరధీరలో నా క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. అరుణ్ చాలా టాలెంటెడ్ డైరెక్టర్. ఈ సినిమాలో 16 మినిట్స్ డ్యూరేషన్ గల ఒక సింగిల్ షాట్ ఉంది. ఆ షాట్ కోసం చాలా రిహార్సల్స్ చేశారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఒక రాత్రంతా ఆ షాట్ తీస్తూనే ఉన్నాం. ఆ షాట్ గురించి చెప్తుంటే గూజ్ బంప్స్ వస్తున్నాయి. నిజంగా మీరు థియేటర్స్ లో చూడాల్సిందే. మీలానే నేను విక్రమ్‌కి అభిమానిని. విక్రమ్ గారు లాంటి యాక్టర్ ఉండడం మన సౌత్ ఇండస్ట్రీకి గర్వకారణం.

## “28°C” టెంపరేచర్ ఫీల్ ప్రేక్షకులకి ఎక్కుతుందా?



“పొలిమేర” చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా “28°C” ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా..షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా కనిపించనుంది. “28°C” చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి ‘చెలియా చెలియా..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ‘చెలియా చెలియా..’ లిరికల్ సాంగ్‌ను మ్యూజిక్ డైరెక్టర్ శ్రావణ్ భరద్వాజ్ కంపోజ్ చేయగా...కిట్టు విస్సాప్రగడ లిరిక్స్ అందించారు. సింగర్ రేవంత్ ఈ పాటను ఆలపించారు. ‘చెలియా చెలియా..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘నీ నగుమోము కనులారా, చూస్తుంటే క్షణమైనా, కనురెప్ప వాలేనా, నా కనుసైగ నీ వెనకా, వెంటాడే మౌనంగా, వేచిందే నువు రాక, ఊహలలో ఊరిస్తూ, దాగినది చాలుగా, ఊరటగా నా ఎదురు నా జతగా రా, చెలియా చెలియా నిన్ను చూడంగ, చెలియా చెలియా కనులు చాలవుగా..’ అంటూ లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. మనసును తాకే భావోద్వేగాలతో ఆద్యంతం సాగే ప్రేమ కథా మూవీ ఇదని చిత్ర దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తెలిపారు.

## ఎమోషనల్ మూవీ ‘నాన్నా మళ్లీ రావా..!’

తెలుగులో మరో హార్ట్ టచింగ్ మూవీ రాబోతోంది. కమల్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్దేష్ దర్శకత్వంలో, డా. ఉమారావు నిర్మాణంలో సత్యప్రకాష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మూవీ ‘నాన్నా మళ్లీ రావా..!’. సత్యప్రకాష్, ప్రభావతి, రిత్విక్, హారిక, శిరీష తదితరులు నటించిన ఈ మూవీ ప్రివ్యూ షో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రదర్శించారు. ‘నాన్నా మళ్లీ రావా..!’ ప్రివ్యూ వీక్షించిన అనంతరం పలువురు భావోద్వేగానికి గురయ్యారు. సినిమా చూస్తున్న సమయంలో కన్నీళ్లు ఆగలేదని చెప్పారు.ఈ సందర్భంగా ప్రధాన పాత్రలో నటించిన సీనియర్ నటుడు సత్యప్రకాష్ మాట్లాడుతూ.. ”ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు గ్లిజరిన్ పెట్టుకోకుండానే ప్రతి రోజు తనకు కన్నీళ్లు వచ్చాయి. సినిమా షూటింగ్ అని కాకుండా తనకు జరుగుతున్న నిజ సందర్భాల్లాగే తాను ఫీల య్యాను, దీనికి కారణం దర్శ కుడు నిర్దేష్ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం కార ణం. ఇలాంటి సినిమాలు అరు దుగా వస్తాయి, కుటుంబ సమేతంగా చూడగలిగే దర్శకుడు తీర్చిదిద్దారు” అని తెలిపారు.







# ప్రభాస్‌కి అన్నయ్యగానా...?

పాన్ ఇండియాలో ప్రభాస్ ఎంత పెద్ద స్టార్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. అతడి కటౌట్ కూడా అలాంటిందే. అందుకే ఇండియాలో ఎంత మంది స్టార్లు ఉన్నా? ప్రభాస్ మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. అతడు పాన్ ఇండియాకి కనెక్ట్ అవ్వడానికి కూడా ప్రధాన కారణం ఆ కాటౌట్ కూడా ఒకటి. సాహెూ చిత్రం సౌత్‌లో ఫెయిలైనా నార్త్ మార్కెట్ లో మాత్రం సంచలన వసూళ్లు రాబట్టినప్పుడు మరోసారి డార్లింగ్ స్టామినా ఏంటన్నది అర్దమైంది. అటుపై సలార్, కల్కి 2898 లాంటి బ్లాక్ బస్టర్లతో మరింత స్ట్రాంగ్ అయ్యాడు. ఇప్పుడా భారీ కటౌట్ తో సంచలన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ చిత్రానికి రంగం సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ కాఫ్‌గా కనిపించనున్నాడు. సందీప్ మార్క్ యాక్షన్ థ్రిల్లర్ ఇది. ఇందులో నెక్స్ట్ లెవల్ యాక్షన్ ఉంటుందని ఇప్పటికే హింట్ కూడా ఇచ్చేసాడు. మరి అలాంటి కంటెంట్ లో సంజయ్ దత్ కూడా భాగమైతే ఎలా ఉంటుంది? అందులోనూ ప్రభాస్ కి అన్నయ్య పాత్రలో ఖల్ నాయక్ కనిపిస్తే ఇంకెలా ఉంటుంది? వెండి తెరపై అది అద్భుతమే కదా. ఇప్పుడా ఛాన్స్ తీసుకోవడానికి సందీప్ రెడ్డి వంగా సిద్దంగా ఉన్నట్లు సన్నిహితుల సమాచారం. ప్రభాస్‌కి అన్నయ్య పాత్రలో సంజయ్ దత్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ప్రభాస్ వయసు.. కటౌట్ ఆధారంగా సంజయ్ దత్ అయితే పక్కాగా సరితూగుతాడని సందీప్ భావిస్తున్నాడుట. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇప్పటికే సంజయ్ దత్ సౌత్ సినిమాల్లో నటించడం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.

## L2E: ఎంపురాన్ అన్ని రకాల అంశాలతో అలరించేలా ఉంటుంది–మోహన్‌లాల్

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం ‘L2E: ఎంపురాన్’. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా



సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ మాట్లాడుతూ .. ‘మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని కూడా అన్ని భాషల వాళ్లు చూస్తున్నారు. ఇప్పుడు మేం పాన్ ఇండియా వైడ్‌గా చిత్రాలను చేస్తున్నాం. సినీ లవర్స్ అందరి కోసం మేం మూవీస్ తీస్తున్నాం. పృథ్వీరాజ్ ఈ చిత్రంతో తెరపై అద్భుతం చేశారు. మేం ముందుగా లూసిఫర్‌ను మూడు పార్టులుగా తీయాలని అనుకున్నాం. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే.. మూడో పార్ట్‌తో మళ్లీ వస్తాం. రెండేళ్లుగా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. సుజిత్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్‌టైన్మెంట్ ఇలా అన్ని రకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి’ అని అన్నారు.

## అమెరికా తెలుగు సంఘం (నాట్స్) “8వ కర్టెన్ రైజర్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) 8వ తెలుగు సంబరాలు ఈవెంట్‌కు సిద్ధమవుతోంది. జూలై 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఈ ఉత్సవాలు అమెరికాలోని టంపాలో జరగనున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో నాట్స్ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమ కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంబరాలు కాన్ఫరెన్స్ కన్వీనర్ అండ్ పూర్వపు చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేనిలు అమెరికా నుండి విచ్చేసి మీడియా సమావేశం నిర్వహించారు. నటి




జయసుధ, ఆమని, దర్శకులు హరీశ్ శంకర్, మెహర్ రమేష్, సంగీత దర్శకుడు తమన్, గీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, చంద్రబోస్, కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ – నాట్స్ అంటే సేవ, భాష ..ఈ రెండు పదాలు గుర్తుకువస్తాయి. అమెరికాలోని తెలుగు వారికి అండగా నిలబడేందుకు 2009లో ఈ ఆర్గనైజేషన్ ను స్థాపించాం. మనకు ఇక్కడ ఏదైనా ఆపద వస్తే స్నేహితులు, బంధువులు ఉంటారు. కానీ అమెరికాలో ఉన్న తెలుగువారికి ఎవరూ ఉండరు. వారికి ధైర్యాన్ని ఇస్తూ అండగా నిలబడుతోంది నాట్స్. తెలుగువారు ఎక్కడున్నా వారికి నాట్స్ అండగా ఉంటోంది. నాట్స్ అంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం. మన భాష రేపటి తరాలకు అందాలి, వారు మన భాషను తెలుసుకోవాలి. అలాగే ఆపద వస్తే ఆదుకునేందుకు చేయూత ఇవ్వాలి..ఇలాంటి లక్ష్యాలతో నాట్స్ ను కొనసాగిస్తున్నాం. మా సంస్థ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు కవులు, కళాకారులు, నటీనటులు, ఇతర రంగాల ప్రముఖు హాజరుకాబోతున్నారు.

## డిఫరెంట్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ‘వీర ధీర శూర’ : విక్రమ్



చియాన్ విక్రమ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరా ముడు, దుషార విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన ఈ చిత్రం ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్‌ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. మార్చి 27న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. హీరో విక్రమ్ మాట్లాడుతూ... మాస్ సినిమాలు చేస్తున్నాను కానీ రస్టిక్ గా ఉండే సినిమా చేసి చాలా రోజులైంది. ఫ్యాన్స్ కోసం మంచి రస్టిక్ యాక్షన్ ఉన్న ఒక సినిమా చేయాలని నేను డైరెక్టర్ అరుణ్ అనుకున్నాం. యాక్షన్ తో పాటు మంచి ఎమోషన్ ఉన్న సినిమా ఇది. ఇలాంటి సినిమాలు చేయడానికి మంచి పెర్ఫార్మర్స్ కావాలి. ఈ సినిమా కోసం మేము ఫస్ట్ అప్రోచ్ అయిన యాక్టర్ సూర్య. ఆయన ఇందులో క్యారెక్టర్ చేయడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ క్యారెక్టర్‌కి సూర్య అయితేనే పర్ఫెక్ట్ . నేను ఎస్ జె సూర్య సినిమాలకి బిగ్ ఫ్యాన్‌ని. యాక్టర్‌గా ఆయన చాలా అద్భుతమైన పాత్రలు చేస్తున్నారు. ఒక పాత్రతో మరో పాత్రకి చాలా వైరుధ్యం ఉంటుంది. యాక్టర్‌గా ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో సూర్యతో కలసి యాక్ట్ చేయడం వండర్‌ఫుల్ వార్నింగ్ పాయింట్ అవుతుంది. ప్రసాద్ లక్కీ హ్యాండ్. ఆయన మా సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది డిఫరెంట్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ . డైరెక్టర్ అరుణ్‌ఈ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. ఒక ఆడియన్స్ ఇలాంటి సినిమాని చూడడానికి ఇష్టపడతాను. జీవి ప్రకాష్ కుమార్ వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ప్రొడ్యూసర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని గ్రాండ్ గా నర్మించారు. తెలుగులో అన్ని రకాల సినిమాలు అద్భుతమైనటువంటి విజయాన్ని సాధిస్తున్నాయి. యాక్టర్స్ కి ఇది చాలా గొప్ప అవకాశం. అన్ని రకాల పాత్రలు చేసే ఛాన్స్ ఉంటుంది . తెలుగు ఆడియన్స్ చూపిస్తున్న ప్రేమ అద్భుతం. వారి ప్రేమకి నా కృతజ్ఞతలు. మార్చి 27న ఈ సినిమా వస్తోంది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా కచ్చితంగా మీరంతా ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. ఈ సినిమా ఫస్ట్ షాట్ నుంచే కథ మొదలైపోతుంది. అందుచేత ఒక ఫైవ్ మినిట్స్ ముందే థియేటర్‌లో వుండేలా చూసుకోవాలని ప్రేక్షకులుని కోరుతున్నాను’అన్నారు.

## “సంతాన ప్రాప్తిరస్తు” లిరికల్ సాంగ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “సంతాన ప్రాప్తిరస్తు”. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా “ఏబీసీడీ” సినిమా, రాజ్ తరుణ్ తో “అహ నా పెళ్లంట” అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ బిగిన్ చేశారు. ఈ నెల 26వ తేదీన ఫస్ట్ సింగిల్ ‘నాలో ఏదో..’ రిలీజ్ చేయబోతున్నారు. సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ కంపోజిషన్ లో హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరి మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్‌గా ‘నాలో ఏదో..’ పాటను చిత్రీకరిం చారు. ఈ పాటకు శ్రీజో లిరిక్స్ అందిం చారు. సింగర్స్ దినకర్ కల్వాల, అదితి భావరాజు పాడారు. ఇటీవల డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేసిన “సంతాన ప్రాప్తి రస్తు” టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ సాంగ్స్ మీద కూడా మ్యూజిక్ లవర్స్‌లో మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044